# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక :170 ఎడిటర్ వి.శ్రీనివాసరావు

బుధవారం సెప్టెంబర్ 10 2025




### భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి

# సీపీ రాధాకృష్ణన్ గెలుపు

**-భారత నూతన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ**

- -ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల ఆధిక్యత
- -రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము
- -ఆయన అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని ప్రధాని విశ్వాసం
- -తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేతగా రాధాకృష్ణన్‌కు గుర్తింపు
- -విజయంపై తమిళనాడులో బీజేపీ కార్యకర్తల సంబరాలు

2

భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్‌డీఏ అభ్యర్థి, బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఎన్నికల్లో ఆయన ప్రతిపక్ష ఇండియా కూటమి అభ్యర్థి బి. సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయంతో దేశ రాజకీయాల్లో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. రాధాకృష్ణన్ గెలుపు పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సహా పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రాధాకృష్ణన్ దశాబ్దాల ప్రజా జీవితానుభవం దేశ పురోగతికి దోహదపడుతుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆకాంక్షించారు. ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.

### టీజీపీఎస్సీకి

# హైకోర్టు షాక్..

**గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ రద్దు**



2

### అనంతపురంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభ... ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత




అనంతపురం వేదికగా బుధవారం జరగనున్న 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' విజయోత్సవ సభకు సర్వం సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా పర్యవేక్షించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఆమె, భద్రతాపరమైన అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దని అధికారులను హోంమంత్రి అనిత గట్టిగా ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో డ్రోన్లతో నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సభకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేదిక నిర్మాణం, బారికేడ్ల ఏర్పాటు వంటి అంశాలపై కూడా అధికారులకు కీలక సూచనలు చేశారు. బుధవారం మధ్యాహ్నం జరగనున్న ఈ విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఇతర కూటమి పార్టీల ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. ప్రముఖుల పర్యటన, భారీ జనసమీకరణ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె వివరించారు.



2

### తొలి త్రైమాసికంలో

# రెండంకెల వృద్ధి...

**తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్**

సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో

# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**-105 యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సాయంపై వినతి**

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసమే స్కూళ్లు అని వెల్లడి**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లతో పాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న విద్యా పథకాలకు కేంద్ర సహకారం కోరుతూ ఆయన రెండు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. ఈ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు, రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. గత ప్రభుత్వం వివిధ పథకాల పేరుతో విచక్షణారహితంగా అధిక వడ్డీలకు చేసిన అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పెనుభారంగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ అధిక వడ్డీల భారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు ప్రస్తుతం ఉన్న అప్పులను రీస్ట్రక్చరింగ్ (పునర్వ్యవస్థీకరణ) చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో కేంద్రం సానుకూలంగా స్పందించి, రాష్ట్రానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా, రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో 'యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ల'ను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కేంద్రం అందించాలని నిర్మలా సీతారామన్‌ను ఆయన అభ్యర్థించారు. ఈ రెండు అంశాలపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు సమావేశం అనంతరం సీఎం పేర్కొన్నారు.

### నేపాల్‌లో

# రాజకీయ? సంక్షోభం...

2

**- ప్రధాని ఓలీ రాజీనామా**

- -తీవ్ర నిరసనల మధ్య నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ రాజీనామా
- -సోషల్ మీడియాపై నిషేధంతో మొదలైన ఆందోళనలు
- హింసాత్మక ఘటనల్లో 19 మంది మృతి, 400 మందికి గాయాలు
- ప్రభుత్వ భవనాలకు, ప్రధాని నివాసానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు
- పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు రంగంలోకి దిగిన సైన్యం



# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు.

పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హెూటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.

పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. అధికారులు తెలిపిన వివరాలు...

వ్యవసాయం, అనుబంధ రంగాలు: తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి), గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.

పరిశ్రమల రంగం: మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది.

సేవా రంగం: హెూటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

# పెద్దపవని పై ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలి.

## -ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం ఇచ్చిన ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు



కావలి,

దాదాపుపుష్కర కాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని పై ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ.ఈ కార్యాలయ సూపరిండెంట్ కు ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు మాట్లాడుతూ...సుమారు పుష్కరకాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్ద పవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 100 గ్రామాల ప్రజలకు, కావలి పట్టణంలోని వైకుంఠపురం, జనతా పేట, తదితర ప్రాంతాల ప్రజలకు అవసరమైన ఫ్లైఓవర్ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు పట్టణం పెరుగుతున్నది, గ్రామాల నుండి వలసలు పెరిగిపోయి పట్టణము మరింతఇరుకుగా తయారవుతున్నది. మరోవైపు అందుకు తగినట్లుగా ప్రజల రాకపోకలకు ప్రయాణాలకు తగినంత రహదారులు బ్రిడ్జిలు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాక ట్రాఫిక్ సమస్యలతో నిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పట్టణంలో ఉన్న ఉదయగిరి బ్రిడ్జి నిత్యం రిపేర్లకు గురవడం ఫలితంగా ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది కలగడం ఒకవైపు చూస్తూనే ఉన్నామని ఇటువంటి తరుణంలో పట్టణానికి మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి అవసరమని అన్నారు. ఉదయగిరి బ్రిడ్జి పైన భారీ వాహనాలు తిరుగుతున్నాయి ప్రజల రాకపోకలు కూడా పెరగడం వలన దాని యొక్క జీవితకాలం తగ్గిపోతుందని భవిష్యత్తులో దీనిపై రాకపోకలు ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉందని అన్నారు. పట్టణ ప్రజల, రూరల్ ప్రాంత ప్రజల ప్రయాణ రవాణా సౌకర్యాలు మెరుగుపడాలన్న, పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోవాలన్నా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కచ్చితంగా జరగాలని అన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతోనే ప్రజలకు శాశ్వతమైన పరిష్కారం జరుగుతుందని అన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి స్థానంలో మరే ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేసినా ప్రజలకు అసౌకర్యం తప్ప మేలు జరగదని అన్నారు . అంతేకాక ప్రత్యామ్నాయ చర్యల వలన ప్రజలు దీర్ఘకాలం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి తో ప్రజలు వనకూరే ప్రయోజనాలు మరే దానితో కూడా సాధ్యం కాదని అన్నారు. కనుక పుష్కరకాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. ప్రజలందరూ భవిష్యత్తులో ఇబ్బందులు లేనటువంటి శాశ్వత పరిష్కారమైన పెద్ద పవని ఫ్లై ఓవర్ బ్రిడ్జి కోసం జరుగుతున్న ఉద్యమంలో తమకు మద్దతు నివ్వాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు ప్రజలను కోరారు. ఆర్ అండ్ బి అధికారులకు వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, సిపిఐ రాష్ట్ర నాయకులు దామ అంకయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్. లక్ష్మిరెడ్డి, సిఐటియు నాయకులు కృష్ణ మోహన్ లు ఉన్నారు.

### భారత నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి

# సీపీ రాధాకృష్ణన్ గెలుపు

సీపీ రాధాకృష్ణన్ అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, "సీపీ రాధాకృష్ణన్ తన పదవిని అద్భుతంగా నిర్వహిస్తారు. ఆయనకున్న అపార అనుభవం, నాయకత్వ పటిమ దేశ ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయి" అని పేర్కొన్నారు. తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్, బీజేపీలో సీనియర్ నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో ఆయన విజయం సులువైంది. మరోవైపు, ప్రతిపక్షాల అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి ఆశించిన స్థాయిలో ఓట్లు దక్కలేదు. రాధాకృష్ణన్ విజయంపై కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ నేతలు సోషల్ మీడియా ద్వారా అభినందనల వర్షం కురిపించారు. ఆయన సొంత రాష్ట్రమైన తమిళనాడులో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులు ఈ విజయాన్ని పార్టీ బలానికి నిదర్శనంగా అభివర్ణించారు. రాధాకృష్ణన్ నాయకత్వంలో దేశం నూతన ప్రగతి పథంలో పయనిస్తుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు రానున్న రాజకీయ పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నేపాల్ లో రాజకీయ సంక్షోభం...

హిమాలయ దేశం నేపాల్‌లో యువతరం ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సోషల్ మీడియాపై విధించిన నిషేధంతో మొదలైన నిరసనలు.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి దేశాన్ని అల్లకల్లోలం చేశాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. రెండు రోజులుగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనల్లో 19 మంది ప్రాణాలు కోల్పోగా, 400 మందికి పైగా గాయపడ్డారు. 'సోషల్ మీడియాపై నిషేధాన్ని ఆపండి, అవినీతిని ఆపండి' అంటూ వేలాది మంది యువత సోమవారం వీధుల్లోకి వచ్చారు. 24 గంటల్లోనే ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. రాజధాని ఖాట్మండు వీధులు రణరంగాన్ని తలపించాయి. నిరసనకారులు పార్లమెంటుతో పాటు ప్రధాని ఓలీ, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ ప్రైవేట్ నివాసాలకు నిప్పుపెట్టారు. ఎదురొచ్చిన పోలీసులతో ఘర్షణకు దిగుతూ, ప్రభుత్వ వాహనాలను తగలబెట్టారు. నిజానికి ఫేస్‌బుక్, ఎక్స్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడంతో ఈ ఆందోళనలు మొదలయ్యాయి. ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, యువత శాంతించలేదు. నిరసనల సందర్భంగా 19 మంది పౌరులు మృతి చెందడంతో పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. ప్రభుత్వంలో పెరిగిపోయిన అవినీతి, బంధుప్రీతికి వ్యతిరేకంగా యువత తమ నిరసనను కొనసాగించింది. అధికారంలో ఉన్నవారి పిల్లలకు అన్యాయంగా అవకాశాలు కల్పిస్తున్నారంటూ »NepoBabies%' హ్యాష్‌ట్యాగ్‌తో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారుపరిస్థితి చేయి దాటిపోవడంతో ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మూసివేశారు. శాంతిభద్రతలను అదుపులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సైన్యాన్ని రంగంలోకి దించింది. ప్రధాని రాజీనామా చేసినప్పటికీ, దేశంలో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. అధ్యక్షుడి ఆధ్వర్యంలో ప్రభుత్వం నడుస్తున్నా, త్వరలోనే అది కూడా కూలిపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు సైన్యం పాలన చేపట్టవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# టీజీపీఎస్సీకి హైకోర్టు షాక్..

తెలంగాణ గ్రూప్-1 నియామక ప్రక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గ్రూప్-1 మూల్యాంకనంపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు మార్చి 10న టీఎస్పీఎస్సీ విడుదల చేసిన జనరల్ ర్యాంకింగ్ జాబితాను, మార్కుల లిస్టును రద్దు చేస్తూ సంచలన తీర్పు వెలువరించింది. గ్రూప్-1 సమాధాన పత్రాలను మళ్లీ మూల్యాంకనం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ పునఃమూల్యాంకనం తప్పనిసరిగా సంజయ్ సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగానే జరగాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం ప్రక్రియను ఎనిమిది నెలల్లోగా పూర్తి చేయాలని గడువు విధించింది. ఒకవేళ నిర్దేశిత సమయంలోగా పునఃమూల్యాంకనం పూర్తి చేయని పక్షంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలనే రద్దు చేయాల్సి వస్తుందని హైకోర్టు హెచ్చరించింది. గ్రూప్-1 మూల్యాంకనంలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కొందరు అభ్యర్థులు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ చివరి దశలో ఉందని, నియామకాలను రద్దు చేయవద్దని ఎంపికైన మరికొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ఇరుపక్షాల వాదనలు విన్నారు. వాదనలు ముగిసిన అనంతరం, న్యాయస్థానం తాజాగా ఈ కీలక తీర్పును వెలువరించింది. ఈ తీర్పుతో గ్రూప్-1 అభ్యర్థులలో మళ్లీ ఉత్కంఠ నెలకొంది.

# ఏపీ. బీసీ పెన్షనర్స్, ఉద్యోగుల, ఉపాధ్యాయుల జేఏసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

## -ఏపీ. బిసి ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ రాష్ట్ర నాయకులు దేవలూటి శంకర్...

విజయవాడ, (శుభోదయం న్యూస్): బీసీ పెన్షనర్స్ ,ఉద్యోగుల ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఈనెల 13 తేదీన తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడ నందు జరిగేటటువంటి రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలో ఉండే బీసీ ఉద్యోగులందరూ తరలి రావాలని బీసీ పెన్షనర్స్, ఉద్యోగుల ఉపాధ్యాయుల జేఏసీ రాష్ట్ర నాయకులు చైర్మన్ మదాసు రంగనాయకులు, వైస్ ఛైర్మన్ నల్ల బోతుల శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ బాలయ్య పిలుపునిచ్చారు.

ఉద్యోగ ,ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శంకర్ మాట్లాడుతూ దేశ నిర్మాణం, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్పాదక వర్గాలైన బీసీలు దశాబ్దాలుగా అణిచివేతకు, దోపిడి గురవుతారని, దేశ జనాభాలో 56% ఉన్న బీసీలకు విద్య, ఉపాధి ,రాజకీయ అవకాశాలలో సరైన వాటా లభించలేదన్నారు. అందుకే కుల ఆధారిత జనాభా గణన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు .

తద్వారా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ,రాజకీయ వెనుకబాటుతనాన్ని గుర్తించి బానిసత్వంలో కొట్టుమిట్టాడుతున్న బీసీలకు దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

బీసీలు దేశ మొత్తం మీద జనాభా 56% పైగా ఉన్న ప్రజా ప్రతినిధులు మాత్రం 15% మాత్రమే ఉన్నారు. ఈ వ్యత్యాసాన్ని తగ్గించాలంటే బీసీల అందరికీ రాజకీయ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని,రాజకీయ అవగాహన కలిగి మన ఓటు మనకున్న శక్తిని రాజకీయంగా మనము ఉపయోగించుకొనే స్థాయికి మనందరం ఎదగాలని ఆయన అన్నారు. బీసీ కులాలు అన్ని ఐక్యతతో బీసీ వేదికలు నిర్మించుకొని అందరు సంఘటితంగా రాష్ట్రస్థాయి ,జాతీయ స్థాయిలో కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు .

బీసీలలో చాలామంది చిన్న వ్యాపారాలు, కూలి, వృత్తి పనుల మీద ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం బీసీలకు సహకార బ్యాంకులు స్థాపించి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీల ప్రధాన బలం, బీసీల అసలు శక్తి మన సంఖ్యాపరంగా ఎక్కువ ఉండడమే అని అన్నారు. కాబట్టి మన శక్తిని ఉపయోగించుకొని మనందరం ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు.

ప్రభుత్వము ముఖ్యంగా జనాభా లెక్కల దామాషా ప్రకారం బీసీలు ఎంత శాతం ఉన్నారో అంత శాతం మేమెంతో మాకంత వాటాను విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన అన్నారు.

బీసీలకు కూడా రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం మంత్రిత్వ శాఖలో బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలను ఆయన కోరారు.



ఈనెల 13న తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడలో జరిగే మీటింగ్ కు తమ వంతు బాధ్యతగా బీసీ ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ కూడా పెద్ద ఎత్తున వచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల నాయకులు బొప్పరాజు శ్రీనివాసరావు , చందలూరి శ్రీనివాసులు, బొప్పరాజు శివ, దేవలూటి కాశీరావు , శివ శంకర్, గోపి రజక, భాస్వరాజ్, ఉత్తరయ్య, హరిప్రసాద్, పార్వతి, లక్ష్మి , హేమ వి.శ్రీనివాసులు , బ్రహ్మయ్య , పొట్లదూర్తి బుజ్జయ్య, తోరటి శ్రీనివాసరావు డిగ్రీ కళాశాల అధ్యాపకులు కృష్ణమూర్తి , డి ఓ కార్తిక్, ఉపాధ్యాయులు మాధవ, దోసకాయల వెంకటేశ్వర్లు, టి.పి వెంకటేశ్వర్లు, రవి గూటూరి శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.



## గూడూరు అన్నదాత పోరు కార్యక్రమంలో డక్కిలి మండల నాయకులు

వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ – విసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా గూడూరు మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ%శీ% వైయస్సార్సీపి సమన్యకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి రైతులకు మద్దత్తుగా , రైతులు పడుతున్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వానికి వివరించుట కొరకు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తో కలిసి గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వట కొరకు గూడూరు పట్టణం లోని టవర్ క్లాక్ నుండి ర్యాలీ గా బయలుదేరారు ఈ కార్యక్రమంలో డక్కిలి మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చింతల శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యక్షులు వలిపి ఆంజనేయులు,కోళ్లపూడి వేణు మాజీ మండల అధ్యక్షులు వి. చెంచయ్య, వేణునాయుడు, దేవులపల్లి మాజీ సర్పంచ్ మదమాల నారాయణరెడ్డి, మాధవయ్యపాలెం శ్రీహరి రెడ్డి, ముప్పల మురళీకృష్ణ, డి.ఉప్పరపల్లి భాస్కర్ నాయుడు, బండి రమేష్ రెడ్డి, డి.వడ్డీపల్లి ఎంపీటీసీ సమాధి చెంచయ్య, మోపూరు ఎల్లంపల్లి మురళి నాయుడు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## పంటలకు యూరియా అధికంగా మోతాదులో వాడరాదు

### -మండల వ్యవసాయ అధికారి బి శివశంకర్

చాట్రాయి మండల రిపోర్టర్ – చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చాట్రాయి మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు వరి పంటకు మూడవకోట యూరి యా అందినట్లు సంతృ ప్తి వ్యక్తం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి డి శివశంకర్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన రైతులతో మాట్లాడుతూ పంటల కు యూరియా తగు మోతాదులో మాత్రమే వాడాలని అధికంగా వాడకూడదని, అలా వాడితే రసంపీల్చే పురుగులు,దోమ ఉధృతి ఎక్కువ అవుతాయని తెలిపారు. అర లీటరు



నానో యూరియా బాటి ల్ 45 కేజీల యూరియా బస్తా కి సమానమని, 45 కేజీలు యూరియా బస్తా నేలలో వేయడం వలన కొంత యూరియా గాలిలో ఆవిరైపోతుం దని, కొంత బాగా నేల ల్లో వృధాగా ఉండటం జరుగుతుందని దాని వలన వానపాములు చనిపోవడమే కాక వాతావరణాన్ని కాలు ష్యం చేస్తుందని అన్నా రు. అదే నానో యూరియా వృధాగా పోదని నానో యూరియా పురుగు మందులలో కలిపి నప్పుడు అది కలు స్తుందా లేదా అని కొంచెం పురుగు మందులు కలిపి రెండు నిమిషాలు కలియతిప్పి గెడ్డ కట్టకుండా ఉంటే స్ప్రే చేసుకోవచ్చు అని తెలియజేశారు. చనుబండ మరియు పోలవరం సొసైటీల ద్వారా 252 టన్నుల యూరియాను రైతులకు అందించడం జరిగిందని 75 మెట్రిక్ టన్నుల యూరియా సొసైటీల నందు మరియు ప్రైవేట్ షాపుల యందు స్టాక్ అందుబాటులో ఉంచటం జరిగిందని వ్యవ సాయాధికారి బి శివ శంకర్ తెలిపారు.



## నూతన మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావుకు అభినందనలు తెలియజేసిన మోపాడు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులకు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో పామూరు మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావు శుభాకాంక్షలు తెలియజేసిన మోపాడు రిజర్వాయర్ సూపర్ చైర్మన్ టిడిపి నాయకులు చుంచు కొండయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పట్ల బొల్లా నరసింహారావు ఉన్న అంకితభావం నాయకత్వం నైపుణ్యం మండలస్థాయి కార్యకర్తలకు ప్రేరేపణగా ఉంటుందని పేర్కొన్నారు ఆయన ఆధ్వర్యంలో టిడిపి మరింత బలవపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును కలిసిన టిడిపి నాయకులు వాయినేని రాఘవ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన పామూరు పట్టణ టిడిపి నాయకులు వాయినేని రాఘవ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫిష్ రంతుల్లా, ఫత్తు మస్తాన్, ఎలమందల హస్లీమ్, షేక్ చిన్న హజరత్, తదితరులు పాల్గొన్నారు



## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం - ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): రైతుల పక్షాన ఎప్పుడు ఎన్డీఏ కూటమి నిలుస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు యూరియతో సహా అన్ని రకాల ఎరువులు ఎలాంటి కొరత లేకుండా సరఫరా అవుతున్నాయని, అయినప్పటికీ ప్రతిపక్షాలు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. వైకాపా కీ చెందిన కొందరు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం పోలవరం నియోజకవర్గంలోని 24 సొసైటీల పరిధిలో కుక్కునూరులో 50 మె.టన్. వేలేరుపాడులో 25 మె.టన్., జీలుగుమిల్లిలో 60 మె.టన్., బుట్టాయిగూడెంలో 27 మె.టన్., పోలవరంలో 70 మె.టన్., కొయ్యలగూడెంలో 90 మె.టన్., టీ.నర్సాపురంలో 65 మె.టన్. %–% మొత్తం 370 మెట్రిక్ టన్నుల యూరియ అందుబాటులో ఉందని ఎమ్మెల్యే వివరించారు. తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను మభ్బి పెట్టే వారిపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం వ్యవసాయ అధికారులు, జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, కూటమి నాయకులు నాలి శ్రీనివాస్, కుంజ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందుబాటులో ఉంది

### -వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమా శ్రీనివాసులు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గంలో రైతులకు అవసరమైన పరిమితిలో యూరియా నిల్వలు ఉన్నాయని వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మొద్దని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు తెలిపారు. ఈ




సందర్భంగా పలు రైతు సేవా కేంద్రాలను పరిశీలించారు. వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలతో రైతులను ఆందోళన బాట పట్టించాలని చూస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో రైతులు ధైర్యంగా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో కావలసినంత యూరియా రైతులకు అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు మానాలని లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు.

## పోలు గురువ రెడ్డికి సంతాపం తెలిపిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంగసాని



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పంచాయతీ గోపాలపురం గ్రామనికి చెందిన పోలు గురవ రెడ్డి 68 సంవత్సరాలు ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ రాత్రి చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న పామూరు మండలం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాసాని హుస్సేన్ రెడ్డి గురువారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్సిపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, కోట వెంకట కృష్ణ రెడ్డి ,చిన్నవుల మాల్యాద్రి, శేషి రెడ్డి సోమి రెడ్డి, సురేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు విజయ్ పరామర్శించిన మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం పుట్టం నాయుడు పల్లి గ్రామానికి చెందిన విజయ్ కుమార్ యాక్సిడెంట్ జరిగిందని విషయం తెలుసుకున్న హటాహుతి వెళ్లిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ఆయన విజయను పరామర్శించి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా సహాయంగా ఉంటుందని ధైర్యం కోల్పోవద్దని విజయ్ కి మరియు వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసిన.... పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, మరియు టిడిపి శ్రేణులు

పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి శ్రేణులు పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, కౌలూరి ఖాజా రహమతుల్లా, షేక్ ఫత్తు మస్తాన్, డివి పాలెం చిన్న హజరత్, అస్లీమ్ గోవాలోని రాజ్ భవన్ లో గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అశోక్ గజపతిరాజు అని, రాజవంశానికి చెందిన వ్యక్తి అయినా పేదల గుండెచప్పుడు తెలిసిన వ్యక్తి అని, సంపన్న కుటుంబంలో పుట్టిన ప్రజల సమస్యలపై స్పందించే మనసున్న మహారాజు అని, దాతృత్వానికి పెట్టింది పేరు అని,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు పిలుపుమేరకు



తెలుగుదేశం పార్టీలో చేరి ఏడుసార్లు శాసనసభ్యునిగా, విజయనగరం నుండి 16వ లోక్ సభ సభ్యునిగా ఎన్నికై కేంద్ర పౌరవిమాన శాఖామాత్యులుగా సేవలందించారని, పార్టీలో విధేయతతో ఉంటూఎన్టీఆర్ క్యాబినెట్లో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగా, చంద్రబాబు క్యాబినెట్లో ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా పనిచేసిన ఘనత అశోక గజపతి రాజుదేనని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించి ప్రస్తుతం గోవా రాష్ట్రానికి 20వ గవర్నర్ గా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

## గవర్నర్ అశోక్ గజపతిరాజును కలిసిన వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ను పామూరు పట్టణ వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు మంగళవారం ఆయన చాంబర్లో కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అశోక్ గజపతిరాజుతో పిడుగు శ్రీనివాసులు కొంచెంసేపు ముచ్చటించి పలు విషయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫిష్ రంతుల్లా, వాయినేని రాఘవ, ఫత్తు మస్తాన్, ఎలమందల అస్లీమ్, షేక్ చిన్న హజరత్, తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి 'అన్నదాత పోరు' లో పాల్గొన్న బూచేపల్లి, దద్దాల

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, ముఖ్యంగా యూరియా దొరక్క వారు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు కనిగిరిలో దర్శి శాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారుమరియు కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ గారి ఇంటి వద్ద నుండి పామూరు బస్టాండ్ మీదగా ఆర్డీవో కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం లో %ణూూ% బాలాజీ గారికి రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మరీ ముఖ్యంగా యూరియా దొరక్క వారు పడుతున్న తీవ్ర ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వినతిపత్రం అందజేశారు.

అనంతరం దర్శి శాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గార్లు మీడియాతో మాట్లాడుతూ రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు గానీ, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకు గానీ ఏ మాత్రం చీమకుట్టినట్టయినా లేదు. రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చెన్నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగేందుకు అర్హుడేనా? రైతులు ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తుకు రావడం దౌర్భాగ్యం అన్నారు.రాష్ట్రంలో టీడీపీ కూటమి ఏర్పడిన నాటి నుంచి వ్యవసాయ రంగంలో సంక్షోభం మొదలైందని, విత్తనాలు మొదలు, పంటలు అమ్ముకునే వరకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పుడు సాగు సీజన్ ఆరంభమైనా ఎక్కడా యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, రోజంతా క్యూలో నిల్చున్నా, ఒక్క బస్తా కూడా దొరకడం లేదని, మామూలుగా రూ.200 ఉండాల్సిన యూరియా బస్తా ఈరోజు రూ.400 నుంచి రూ. 600 మధ్యలో కొనాల్సివస్తుందని, బ్లాక్ మార్కెట్‌లో ఒక్కో బస్తాపై రూ.300కు పైగా ఎక్కువ వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంత కఠోర వాస్తవాలు కళ్ల ముందే కనిపిస్తున్నా, ప్రభుత్వం మాత్రం యూరియా కొరత లేదంటూ బొంకుతోందని ఆక్షేపించింది. అందుకే రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.అంతే కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో ఏటా రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం చేస్తామన్న కూటమి ప్రభుత్వం, తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి, రెండో ఏడాది కూడా కేవలం రూ.5 వేలు మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేసిందని, అక్కడా దాదాపు 7 లక్షల మంది రైతులకు కోత పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత పంటల బీమా లేదని, సున్నా వడ్డీ పంట రుణాలు లేవని, ఇన్‌పుట్ సబ్సిడీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు.

2019–24 కాలంలో వైయస్ఆర్‌సీపీ జగనన్న ప్రభుత్వంలో ప్రతి రైతుకు భీమా కల్పించామని,పెట్టుబడి సాయంగా రైతు భరోసా అందించి రైతులను ఆదుకున్నామన్నారు.ఆర్బీకేల ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులు, విత్తనాలు పంపిణీ చేశామని గుర్తు చేశారు.ఈ సందర్భంగా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేయాలని, యూరియా సహా ఎరువుల కొరత లేకుండా చూడాలని రైతుల చెంతకే వాటిని చేర్చాలన్నారు. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించి, ఎరువులను పక్కదోవ పట్టలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.పంటలకు గిట్టుబాటు ధర అందించాలి. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలి. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, దద్దాల నారాయణ యాదవ్ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..రైతన్నకు బాసటగా వైయస్ఆర్ సీపీ ఉంటదని చెప్పారు..ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, రైతులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు..

ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులకు, పార్టీ శ్రేణుకు ధన్యవాదములు తెలిపారు. పార్టీ పిలుపినిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ నియోజకవర్గం లో కార్యకర్తలకు నిత్యం అండగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ నిలుస్తున్నారని కొనియాడి అభినందించారు.

ఈ కార్యక్రమంలో బూచేపల్లి వెంకాయమ్మ గారు,కే.ఆదేన్న, షేక్ అబ్దుల్ గఫార్,గుంటక తిరుపతిరెడ్డి,వై ఎం ప్రసాద్ రెడ్డి, మడతల కస్తూరి రెడ్డి,గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య,పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, మూడమంచు వెంకటేశ్వర్లు, గంగసాని లక్ష్మి, గాయం సావిత్రి,పులి శాంతి,తమ్మనేని సుజాత,యక్కంటి శ్రీనివాసులు రెడ్డి,గజ్జల వెంకటరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి,కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి,భువనగిరి వెంకటయ్య,దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, మితికాల గురవయ్య, కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సూరసాని మోహన్ రెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, పోలక సిద్ధారెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఆవుల భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, ముల్లంగి శ్రీహరి రెడ్డి, అయిమల్ల నాగమణి, రామనబోయిన శ్రీనివాసులు, రాచపూడి మాణిక్యరావు, గూదూరి అబ్రహం లింకన్, దాసరి



మురళి, షేక్ గయాజ్, షేక్ చాంద్ బాషా బుజ్జి, పల్నాటి భాస్కర్ రెడ్డి, పొల్ల సుబ్రహ్మణ్యం, తాతపూడి సురేష్, కాకర్ల వెంకటేశ్వర్లు, పోలు జయరామిరెడ్డి,చిలిపిరెడ్డి సరస్వతి,రేగుల బాలయ్య చౌదరి,దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,తూము వెంకటకృష్ణారెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,తాతపూడి సురేష్,తాతపూడి నాని,సిద్దు వెంకటరెడ్డి, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి,మద్ది తిరుపతయ్య,కస్తాల బాలాజీ, సాని కొమ్ము మధుసూదన్ రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి, ఎర్రబల్లి దేవరాజు,నక్క రామకృష్ణ,షేక్ రహీం భాష, పచ్చవ వెంకటసుబ్బయ్య చౌదరి, గుంటూరు వెంకటేశ్వర్లు చౌదరి, బాల మాలకొండ రెడ్డి మరియు రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గం అనుబంధం విభాగం సభ్యులు,మండల కార్యవర్గ సభ్యులు, వైస్ ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా సభ్యులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్‌లో మూడు కోట్ల రూపాయల భారీ చోరీ

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా....
చింతలపూడి మండలం చింతలపూడిలో కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ లో భారీ చోరీ .
మూడు కోట్ల రూపాయలు గోల్డ్ (380 పాకెట్స్)తో పరార్ అయిన అదే సంస్థలో పనిచేస్తున్న ఆడిటర్ వడ్లమూడి ఉమామహేష్.ఈరోజు చింతలపూడి కనకదుర్గ ఫైనాన్స్ సంస్థకు ఆడిట్ చేయడానికి ఉదయం 11 గంటలకు వచ్చిన వడ్లమూడి ఉమామహేష్. హెడ్ ఆఫీస్ విజయవాడ నుండి గోల్డ్ ఆడిట్ చేయడానికి వచ్చిన మహేష్. చింతలపూడి సంస్థలో పనిచేస్తున్న మేనేజర్ యాదలప్రవీణ్ కుమార్, అదే సంస్థలో క్యాష్ ఇయర్ గా పనిచేస్తున్న అమృతాలఆషా లను బయటకు పంపించి 380 పాకెట్స్ గోల్డ్ సుమారుగా 3 కోట్లు రూపాయలు గోల్డ్ తో పరార్ అయిన మహేష్.సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్న చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, ఎస్ ఐ సతీష్ కుమార్.నాకు హెల్త్ బాలేదు కోకో నట్ వాటర్ తీసుకుని రమ్మని మమల్ని బయటకు పంపించారు. ఈలోపు గోల్డ్ బ్యాగ్ తో సాయంత్రం 5 గంటల సమయంలో పరార్ అయ్యాడు అని చెబుతున్న సంస్థ ప్రతినిధులు.

## వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా పిపి మధుసూధన్ రెడ్డి.







నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన పీపీ మధుసూదన్ రెడ్డిని దీబగుంట్ల కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ నాగేశ్వరరావు మరియు సీతారామపురం కు చెందిన ఎల్ఐసి ఏజెంట్ నాగ భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.నంద్యాల జిల్లా గోస్పాడు మండలం దీబగుంట్ల కు చెందిన ప్రముఖ వైసీపీ నాయకులు పీపీ మధుసూదన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల నియోజకవర్గ యువ నేత పి.పి. మధుసుదన్ రెడ్డిని ప్రొద్దుటూరు, డోన్ నియోజకవర్గ అప్పగిస్తూ వైసీపీ అధిష్టానం బాధ్యతలు ఆదేశాలు జారీ చేసింది. పీపీ మధుసూదన్ రెడ్డి మరెన్నో పదువులు చేపట్టాలని నాగేశ్వరరావు,ఎల్ఐసి ఏజెంట్.%ఎ.చీ%.భాస్కర్ రెడ్డి, ఎల్ఐసి ఏజెంట్ సిద్ది రవి కుమార్ ఆకాంక్షించారు.

## పొలాల్లోకి వెళ్లే రహదారికి అడ్డంగా గోతులు తీశారు.రైతులు ఆవేదన

సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): కొన్నేళ్లగా పొలాల్లోకి వెళ్లే రహదారిని జెసిబి యంత్రంతో పూడ్చి రైతులు సాగు చేసిన పంటల్లోకి వెళ్లి రహదారిని పూడ్చి వేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం వేశారు సిద్ధవటం మండలంలోని జ్యోతి రెవెన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్274/3 18 లింకుల రహదారి రెవెన్యూ రికార్డు నందు ఉన్న రైతుల పొలాల్లోకి వెళ్లకుండా గ్రామానికి చెందిన వ్యక్తి రహదారికి అడ్డంగా గోతులు తీశారని సోమవారం మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు దృష్టికి తీసుకెళ్లామని సమస్య పరిష్కారం చేయాలని రైతులు తెలిపారు ఈ రహదారిన దాదాపు 55 ఎకరాల పైన రైతుల పొలాలు ఉన్నాయని రహదారి కి అడ్డంగా ఉన్న గోతులు పూడ్చివేసి రైతులకు



న్యాయం చేయాలని అధికారులను రైతులు కోరారు ఈ విషయమై ఇంచార్జ్ విఆర్ఓ ప్రభాకర్ రెడ్డి వివరణ కోరగా రెవిన్యూ రికార్డు ప్రకారము రహదారికి అడ్డంగా తీసిన గోతుల ప్రదేశాల్లో రైతులు పొలాల్లోకి వెళ్లడానికి రహదారిగా ఉందని సిద్దోటం మండల తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి రైతులు పొలాల్లో కెళ్ళి రహదారి సమస్య పరిష్కారం చేస్తామని రైతులు గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి గొడవలు లేకుండా ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు.



## పిల్లుట్ల జీవి జీకేఆర్ఓ ఎస్టేట్ చైర్మన్గా నంద్యాల ధనుంజయ రెడ్డి

### -నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా మాచవరం మండలం పిల్లుట్ల గ్రామంలోని జివిజి కేఆర్వో హైస్కూల్ ఎస్టేట్ నందు మంగళవారం సత్తెనపల్లి గ్రూప్ అఫ్ టెంపుల్స్ ఇన్స్పెక్టర్ లీలవతి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మంగళవారం చేయించారు. చైర్మన్ గా నందేల ధనుంజయరెడ్డి, డైరెక్టర్లుగా పెంట్యాల సత్యనారాయణ, కొత్త సత్యనారాయణ, కొమ్ము మరియు బాబు, కాంద్రగుంట మునియ్య,ముప్పన అంజమ్మ, గుర్రపు సాల గోవర్ధన, రాఘవ అనురాధ, ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమం లో ఎండో మెంట్ ఆఫీసర్ గుర్రం శ్రీనివాస రెడ్డి, సీనియర్ తెలుగు దేశం నాయకులు బాహటం సత్యనారాయణ రాజు,సర్పంచ్ లగుమవరపు శివపార్వతి సాంబశివరావు, పొందూరి నరసింహారావు, జక్కా వాసు, చింతల నరసింహారావు, బాజీ,అంజా సాహెబ్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు తిప్పలు



కనేకల్ మండల విలేకరి మాల్యం కిరణ్ కుమార్ సెప్టెంబర్ 10 (శుభోదయం న్యూస్) : కనేకల్ పంచాయతీ పరిధిలోని కోరమండల్ లో కనేకల్ క్రాస్ లో యూరియా కోసం రైతులు అల్లాడిపోతున్నారు. ఎరువులు డిపోలు వద్ద ఉదయం నుంచి పెద్ద క్యూలో నిలబడి రైతులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. డిపోలో వద్ద యూరియా కొరత ఉండటంతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటల సమయానికి ఎరువు అందకపోతే దిగుబడి దెబ్బతింటుందని రైతుల ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ప్రభుత్వము చర్యలు తీసుకొని రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలని రైతులు కనేకల్ తహసిల్దార్ బ్రహ్మయ్య ఏవో జగదీష్ ను రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సూర్యలంక రాక పరిశీలిస్తున్న అధికారులు

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ జిల్లా పర్యటనను పురస్కరించుకొని భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్.జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ అటవీశాఖ, సైన్స్ %డ% టెక్నాలజీ శాఖ మంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈ నెల 11న బాపట్ల జిల్లా అడివిపాలెం పంచాయతీ పరిధిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ మంగళవారం పరిశీలించారు.హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని, సూర్యలంక నుండి నగరవనానికి వచ్చే మార్గమధ్యంలో తాటి మొక్క నాటనున్న ప్రదేశాన్ని, నగరవనంలో అమరవీరులకు నివాళులు అర్పించనున్న స్థూప ఏర్పాటును, అమరవీరుల కుటుంబాలతో సమావేశం జరగనున్న ప్రదేశాలను జిల్లా ఎస్పీ పరిశీలించాడు. అదేవిధంగా, సూర్యలంక నుండి నగరవనానికి వచ్చే మార్గంలో ట్రాఫిక్, భద్రతాపరమైన అంశాలపై సమగ్రంగా సమీక్షించి, తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ బాపట్ల జిల్లాలో తొలిసారి పర్యటించనున్న నేపథ్యంలో, పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 11న బాపట్ల జిల్లా అడివిపాలెం పంచాయతీ పరిధిలో ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. పర్యటనకు సంబంధించి ప్రదేశాలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి ప్రజల్లో ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఉండటంతో భద్రతా దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ గంగాధర్ గౌడ్, జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్, రెవెన్యూ, పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సూర్యలంక పర్యటన ఉపముఖ్యమంత్రి పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ కలెక్టర్ ఎమ్మెల్యే

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన రెండు గంటలపాటు బాపట్ల మండలం సూర్యలంక వద్ద జరగనుంది.శనివారం ఉదయం 9.10 కి ఎయిర్ పోర్స్ కు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు.అక్కడి నుండి సప్త వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలిస్తారు. మీడియాతో మాట్లాడతారు.అక్కడనుండి నగర వనం కు వస్తారు.ఫారెస్ట్ శాఖలో అమరులైన కుటుంబ సభ్యులు పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేస్తారు. 11 గంటల 10 నిమిషాలకు ఎయిర్ పోర్స్ లోని హెలిప్యాడ్ వద్ద నుండి అమరావతికి వెళ్ళిపోతారు.



# కార్పొరేట్ సెలూన్లను తరిమికొడదాం

# భారీ ర్యాలీ నిర్వహించిన నాయి బ్రాహ్మణులు

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 10 (శుభోదయం న్యూస్): పట్టణంలోని నాయి బ్రాహ్మణుల కడుపు కొడుతున్న కార్పొరేట్ సెలవులను కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ నాయి బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేట్ సెలూన్లకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు వ్యతిరేకంగాబీహార్ రాష్ట్రం నుండి గుంతకల్ కు వచ్చి కార్పొరేట్ సెలూన్నును పెట్టి స్థానిక చౌరవృత్తి దారుల కడుపు కొడుతున్నందుకు గో బ్యాక్ గో బ్యాక్ కార్పొరేట్ సెలూన్స్ అంటూ గుంతకల్ బీరప్ప సర్కిల్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా గాంధీ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టుతూ కార్పొరేట్ సెల్యూట్ షాప్ ముందు కూర్చుని నిరసన వాదులు మంగలి కులస్తులు కులస్తులు నిరసనను చేపట్టడం జరిగింది గో బ్యాక్ కార్పొరేట్ సెలూన్ గో బ్యాక్ అంటూ గుంతకల్ లో ఉన్నటువంటి అన్ని మంగళ షాపులు చిన్న చిన్న బంకులు అన్ని మూసివేసి నిరసనలో పాల్గొని తమ బాధలను కష్టాలను వివరిస్తూ మాట్లాడడం జరిగింది గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి మంగలి కులస్తుల మంగళ షాపులు వృత్తిని కోల్పోయే ప్రమాదం ఉందని జీవితాలు రోడ్డున పడే అవకాశం ఉన్నందున ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం చూసి కార్పొరేట్ సెలూన్స్ తొలగించాలని స్థానిక అనంతపురం జిల్లా కలెక్టర్ వారికి గుంతకల్ ఆర్డీవో గారికి స్థానిక తాసిల్దారు వారికి నిరసన ర్యాలీ ద్వారా ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ




వివిధ కుల సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ గారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు తక్షణమే క్షవరవృత్తిదారుల కుటుంబాలను ఆదుకొని బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన ఇతర కార్పొరేట్ సెలూన్నును ఇతర కులాలు పెట్టినటువంటి కార్పొరేట్ సెలూన్నును లైసెన్స్ రద్దుచేసి స్థానిక క్షవరవృత్తిదారులకు స్థానిక మంగలి కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడమైనది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ,, క్షవర వృత్తిదారుల సంఘం అనంతపురం జిల్లా కన్వీనర్ భజన్తి శ్రీనివాసులు , సంచారజాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు , రజక సంఘం రాష్ట్ర నాయకులు చాకలి దేవేంద్రప్ప , పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు వి ఆదినారాయణ, కాటికాపర్ల సంఘం రాష్ట్ర నాయకులు జగ్గలి రమేష్, సిఐటియు టౌన్ సెక్రటరీ సాకే నాగరాజు, డివైఎఫ్ఐ టౌన్ సెక్రటరీ సురేంద్ర, కెవిపిఎస్ టౌన్ సెక్రటరీ రాము నాయక్, ఎస్సీ ఎస్టీ జేఏసీ టౌన్ సెక్రటరీ జన్నే మస్తానయ్య, క్షవరవృత్తి దారుల సంఘం టౌన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎమ్మార్పీఎస్ గుంతకల్ మండల నాయకులు జయరాం మాదిగ ఆనంద్ మాదిగ మంగలి కులస్తులు మాణిక్యం బ్రహ్మయ్య రమేష్ అజయ్ లీలా కుమార్ , మంగలి విశ్వనాథ్ మంగలి నెట్టికల్లు మంగలి రామాంజనేయులు మంగలి గోవిందు మంగలి శ్రీనివాసులు నాయి బ్రాహ్మణుల సంఘం గుంతకల్ టౌన్ అధ్యక్షులు ఎక్స్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ కార్యదర్శి వేణుకుమార్ , ఐద్వా గుంతకల్ పట్టణ కమిటీ అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి రంగమ్మ , వాల్మీకి సంఘం గుంతకల్ పట్టణ నాయకులు వాల్మీకి ఎల్లప్ప వందలాదిమంది కార్యకర్తలు నాయకులు ఈ నిరసన ర్యాలీలో పాల్గొని కార్పొరేట్ సెలూన్స్ అంటూ నినాదాలతో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఇట్లు సామాజిక ఉద్యమం నమస్కారములతో, కేఎల్ స్వామిదాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుంతకల్ మండలం అనంతపురం జిల్లా ఆంధ్ర ప్రదేశ్.




# చంద్రబాబు నువ్వు 120 సంవత్సరాలు బతికితే ఎవరికి లాభం

### రైతులు సుఖంగా ఉంటే రాష్ట్రానికి ఆనందం ఇది తెలుసుకో : నైరుతి రెడ్డి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 10 (శుభోదయం న్యూస్): చంద్రబాబు నువ్వు 120 సంవత్సరాలు బతికితే ఎవరికి లాభం. రైతులు ఆనందంగా ఉంటే రాష్ట్రానికి సుఖం అన్నదాతల బాగోగులను మొదటగా చూసుకో అంటూ అన్నదాతల పట్ల చంద్రబాబు చేస్తున్న తీరుపై వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆమె వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు అన్నదాతలకు పంట వేసుకునేందుకు యూరియా ఇవ్వకుండా వారిని వేదిస్తున్నావ్ యూరియా వేస్తే క్యాన్సర్ వస్తుందంటూ ఉచిత సలహాలు ఇస్తూ యూరియాను రైతులకు అందకుండా చేస్తున్నావ్ ఇది న్యాయమేనా అంటూ ఆమె ప్రశ్నించారు నాడు జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల పట్ల ఆయన తీసుకున్న శ్రద్ధ ఒక్కసారి గుర్తు చేసుకో వారి కోసం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి విషయాన్ని రైతన్నలకు తెలిపేవాడు వారిని కన్న బిడ్డల్లా చూసుకునేవాడు నేడు రైతు భరోసా కేంద్రాలు దిక్కు తెలియని పరిస్థితుల్లో ఉన్నాయి అలాంటి దుస్థితి కల్పించిన నీకు రైతుల గోడు తగలకుండా పోదు అంటూ ఆమె ఆగ్రహంగా అన్నారు సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉండే వారిని ఇప్పుడు సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఎంతో బాధపడుతున్నారని పేర్కొన్నారు ఇక రాబోయే కాలంలో జగనన్న ప్రభంజనం తప్పదని ఆ దాటికి మీరు తట్టుకోలేరన్నారు ఈ సందర్భంగా అశేష వైసిపి నాయకుల కార్యకర్తల రైతన్నల స్వామి ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరలా ముఖ్యమంత్రిని చేస్తారు

### మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 10 (శుభోదయం న్యూస్): మీసాలు మెలవేసి చెబుతున్నా మళ్ళీ ప్రజలు జగన్మోహన్ రెడ్డికి పట్టం కడతారని ముఖ్యమంత్రిగా చేస్తారని వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ వైఎస్ఆర్సిపి పార్టీని అని ఆయన అన్నారు మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆయన వేలాది మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతుల ఉద్దేశించి మాట్లాడారు బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సరంలోనే వాగ్దానాలు అమలుపరచక విఫలమైందన్నారు నేడు అన్నదాతల జీవితాలతో ఆటలాడుకుంటున్నదిని యూరియా ఎరువులను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ రైతుల జీవితాలను చీకటిమయం చేసేందుకు సంసిద్ధమైనదని ఆయన ధ్వజమెత్తారు పాలన తీరు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఒకపక్క వికలాంగుల పెన్షన్లను తొలగించి వారి గోడు కూడా కుటుంబ ప్రభుత్వం అంట గట్టుకునిందని ఆరోపించారు నోటికి వచ్చిన వాగ్దానాలు చేసి సూపర్ సిక్స్ సక్సెస్ అంటూ భుజాలు ఎగరవేస్తున్నదని ఎక్కడ సక్సెస్ అయిందో చూపాలని ఆయన కోరారు నిరుద్యోగం అలాగే ఉండిపోయింది విద్యార్థులు తల్లడిల్లి పోతున్నారు నాటి వైసిపి ప్రభుత్వం లో సంక్షేమ పథకాలు అమలు జరిగే ప్రజల సుఖశాంతులతో ఉన్నారు. ఇప్పుడు ఆ సుఖశాంతులు కరువైపోయాయి ఎక్కడ పోయినా ప్రజల ముఖాల్లో సంతోషం కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే నాయకుల కార్యకర్తల పైన తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు చంద్రబాబు సూపర్ సిక్స్ అంటూ ప్రజల మోసం చేశావు మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి కేవలం 11 సీట్లతోనే మిమ్మల్ని నిద్రపోనికుండా చేస్తున్నారు ఉదయం లేస్తేనే మీకు జగన్ జ్ఞాపకం వస్తాడు జగన్ అంటేనే



దడద భయం మీలో చోటుచేసుకున్నాయి రాత్రంతా మీరు నిద్రపోరు మీ కలలో కూడా జగనే వస్తున్నాడు ర్యాలీ మెయిన్ రోడ్డు గుండా వేలాదిమంది వైసీపీ నాయకులు కార్యకర్తలు రైతులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ముందు కదిలారు. బైక్ ర్యాలీ కూడా కొనసాగింది.

# ట్రైబల్ ప్రాంతం నందు ఫీవర్ సర్వే



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం గౌరవ కలెక్టర్ గారు ఆదేశానూసారం, డి ఎం హెచ్ ఓ గారు మరియు డి ఎం ఓ గారు సూచన లు ప్రకారం ట్రైబల్ ప్రాంతం నందు ఫీవర్ సర్వే, ఏవో హౌస్ టు హౌస్ సర్వే నీటినిలువలు ఉన్నప్రాంతంలో ఆయిల్ బాల్స్ ఉపయోగించి, ఫీల్డ్ సర్వే డాక్టర్ యాగ్నిక్ గారికి ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ లో పర్యటించి జ్వరాలు రాకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు తెలియ చేసారు,పంచాయతీ సెక్రటరీ శివకోటేశ్వరావు, బ్లీచింగ్ చెల్లించి నారు ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ ఆఫీసర్, ఐ సి కె ఇజ్రాయెల్ మాట్లాడు తూ ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే పాటించాలని, నీటినిలువలు లేకుండా చూడాలని తద్వారా దోమలార్వ నిర్మూలన ద్వారా మలేరియా డెంగ్యూ జ్వరాలు రాకుండా వుంటాయని, తెలియ చేసారు, ఇంకా ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం నాగలక్ష్మి, ఆశ బాలనాగమ్మ, వై రాని కే రాణి ప్రావీణ్య, పంచాయతీ సిబ్బంది పి హెచ్ ఎన్ సూర్య కుమారి గారు పాల్గొన్నారు

# రాష్ట్రంలో రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## -నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

వెంకటగిరి, నియోజకవర్గ%శీ% ఇంచార్జ్ - వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా గూడూరు మంగళవారం అన్నదాత పోరు పేరిట ఆందోళనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూరియా కొరత.గిట్టుబాటుధరల్లేక రైతులు విలవిల్లాడుతున్నా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తోందని కూటమి సర్కార్ మెడలు వంచి రైతుల గళం వినిపించేందుకు ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం . ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు లో సబ్ కలెక్టర్ కార్యాలయం లో గూడూరు సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కార్ రైతు సమస్యలపై మొద్దునిద్ర పోతోందని, అన్నదాతల పట్ల నిర్లక్ష్యంతో ఉన్న ఈ ప్రభుత్వం కళ్ళు తెరిపించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ ఆర్సీపీ ఆందోళనలు చేపట్టనుందని చెప్పారు. రైతులకు కనీసం అవసరమైన మేరకు యూరియాను కూడా అందించ లేని ఒక అసమర్థ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కృత్రిమకొరతను సృష్టించి, యూరియా బ్లాక్ మార్కెట్ దందాతో కూటమి నేతలు కోట్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం ద్వారా, రైతు లకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాడుతుందని స్పష్టం చేశారు.రైతులు, వ్యవసాయ సంఘాలతో కలసి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన గళాన్ని వినిపిస్తామన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి రైతాంగ డిమాండ్లపై దిగిరావాలి. యూరియా బ్లాక్ మార్కెటింగ్ని అరికట్టి ఎమ్మార్పీ ధరలకే రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలి. ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లించాలి. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర చెల్లించాలి. గత వైసీపీ హయాంలో మాదిరిగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి మార్కెట్ లో పోటీ పెంచాలి. ప్రైవేటు వ్యాపారులతో సమా వేశాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ఒప్పించి రైతులకు అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధ్యతా యుతమైన ప్రతిపక్షంగా వైసీపీ ఆధ్వర్యంలో రైతు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయ నీయంగా మారిందని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో ఎరువుల కొరత ఉంటే, మరికొన్ని ప్రాంతాల్లో పంట నష్ట పరిహారం ఇవ్వడం లేదన్నారు. వరి, పొగాకు, ఉల్లి, చీనీ, మామిడి, అరటి.. ఇలా రాష్ట్రమంతటా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించటంలేదని దీనిపై నిరసనలు వ్యక్తం చేసి ప్రశ్నించినప్పుడు మాత్రం హడావుడిగా కేంద్రానికి లేఖ రాసేసి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులు దులిపేసు కుంటున్నారని ఆరోపించారు. సీఎంగా ఏడాదిన్నర పాలనలో ఏనాడూ రైతులను ఆదుకునే చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్నారు. వ్యవసాయాన్ని గాలికొది లేసిందే కాకుండా యూరియా ఎక్కువ వాడితే కేన్సర్ వస్తుందని ముఖ్యమంత్రి సెటైర్లు వేయటం దుర్మార్గ మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ వెంకటగిరి గూడూరు నియోజకవర్గాల ల రైతులు వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం




దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :09.09.2025 న దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం మరియు బోడేనాయక్ తండా గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులు సాగు చేసిన మిరప మరియు బొప్పాయి పంట లను సందర్శించి రైతుల కు భూసారా పరీక్ష ఫలితల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, నానో యూరియా ఉపయోగ %శీ%, జీవన ఎరువులు, ప్రకృతి వ్యవసాయ%శీ% ద్వారా పంటలు సాగు చేయాలనీ తెలిపారు. ఈ విధంగా చేయడం వలన పంట సాగు పెట్టు బడి తగ్గించు కోవచ్చని తెలిపారు.

అలాగే నల్ల పొగాకు పంట రైతులు ఎవ్వరు సాగు చేయరాదాని, పొగాకు పంట కు ప్రభుత్వం కొనుగోలు చేయదని కావున రైతులు పొగాకు పంట కు బదులుగా ప్రత్యామ్నాయ పంటలైన అలసంద, మొక్కజొన్న, మినుము పంటలు సాగు చేయాలనీ తెలియజేయడం జరిగింది.

అలాగే ఈరోజు మండలం లోని 10 రైతు సేవా కేంద్రాలలో రైతులకు యూరియా అవుట్ రీచ్ పై మరియు నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దు అని రైతులకు అవహగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అన్ని గ్రామ రెవిన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్సులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, %ూజూ% చైతన్య కుమార్ రైతులు పాల్గొన్నారు

# అభిమాన నేతకు పాలాభిషేకం

## -జనసంద్రంగా మారిన తోచలక గ్రామం

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా లింగపాలెం మండలం తోచలక గ్రామంలో అంగరంగ వైభవంగా సాగిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన గత 25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని లింగపాలెం నుంచి తోచిలక కొణిజర్ల మీదుగా ధర్మాజీగూడెం రోడ్డు ఇప్పుడు నూతన నిర్మాణానికి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ నిర్విరామమైన కృషితో సిద్ధమవుతుంది అందులో భాగంగా

6 కిలోమీటర్ల దూరం,3 కోట్ల 75 లక్షల నిర్మాణ వ్యయం తో నిర్మించబోతున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ 25 సంవత్సరాల తర్వాత వారి గ్రామానికి నాణ్యమైన రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన జరగటంతో గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పండుగ వాతావరణం మధ్య శాసనసభ్యులు వారికి పూలాభిషేకంతో,పాలాభిషేకంతో ఘన స్వాగతంతో తోచిలక గ్రామానికి ఆహ్వానించారు

ఈ సందర్భంగా మొదటగా శాసనసభ్యులు వారు అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు,

ఆ తర్వాత శాసనసభ్యులు వారిని మేళ తాళాలతో డీజే శబ్దాలతో ర్యాలీగా తీసుకెళ్లారు, తదుపరి

శాసన సభ్యులు మాట్లాడుతూ.ఇది నా సొంత మండలం, నా సొంత ఊరు, అన్నిటితోపాటు ఈ రోడ్డు నిర్మాణానికి కూడా ప్రారంభ పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉంది,

ఏదైతే మొట్టమొదటిసారిగా ఇదే గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో ఇచ్చిన మాట ఉందో ఆ మాటను నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషపడుతున్నాను, అందుకుగాను

ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్కి,

విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను,

ఈ మండలంలో ఏ కార్యక్రమం చేపట్టిన కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,ఆడపడుచులు వారి భుజ స్కందాల మీద పెట్టుకొని కార్యక్రమం విజయవంతం చేస్తారు,

అందుకుగాను అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలియజేశారు,

ముఖ్యంగా రైతులకు యూరియా అందుబాటులో లేదని రైతులు నష్టపోతున్నారని వైసీపీ మూకలు చేస్తున్న అల్లరిని ఎవరు పట్టించుకోనవసరం లేదని ఈరోజు అన్నిచోట్ల రైతన్నలకు కావలసిన యూరియా సరిపడినంత ఉందని రైతన్నలు ఎవరూ కూడా అధైర్య పడనవసరం లేదని,ఎవరి మాయ మాటలు నమ్మనవసరం లేదని ధైర్యం చెప్పారు,

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలన్నీ



నెరవేర్చి ఈరోజు ప్రజల మనసు గెలుచుకుందని,ఈమధ్య తీసిన మెగా డీఎస్సీ ఎంతోమంది భవిష్యత్తు ఉపాధ్యాయులను భావితరాలకు అందించిందని

స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు మనోధైర్యాన్ని నింపి, వారందరూ ఈ పథకాన్ని చాలా సంతోషంగా ఉపయోగించుకుంటున్నారని,తెలియజేశారు,

చివరగా ఇది మంచి ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం కార్యకర్తే అధినేతగా ఆలోచించే ప్రభుత్వమని తెలియజేశారు,

పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకు ఎప్పటికైనా గుర్తింపు లభించడం తధ్యమని అప్పటివరకు ఓపికతో ఉండి పార్టీకి నిస్వార్థమైన సేవను అందించాలని తెలియజేశారు,

చివరగా ఇంత మంచి కార్యక్రమం నిర్వహించి, నాకు ఇంత ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే

ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ఆడపడుచులు, భారీ ఎత్తున పాల్గొన్నారు.




## కడప జిల్లా బద్వేల్ పట్టణంలో తెలిసి తెలియని వైద్యంతో ప్రజలను హడలెత్తిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లు..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): అసలే వర్షా కాలంలో జ్వరాలు విజృంభణతో ఇబ్బంది పడుతున్న ప్రజలను, ఆరోగ్య సమస్యలతో హాస్పిటల్స్ కి వచ్చిన పేషెంట్లను అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా అనవసరమైన మాత్రలు, ఇంజెక్షన్ లతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లు. సరియైన క్వాలిఫికేషన్ లేకున్నా, సరిఅయిన వసతులు లేకున్నా ఇష్టారీతిన హాస్పిటల్స్ నడుపుతూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్న శంకర్ దాదా ఎంబిబిఎస్ లు. బద్వేలు పట్టణంలో అగ్రహారంలో ఉండే ఒకతను తన కూతురుకి జ్వరం రావడంతో బద్వేలు లో నెల్లూరు రోడ్ శేఖర్ హాలు దగ్గర ఉన్న దివ్య హాస్పిటల్ కి తీసుకువెళ్లగా, డాక్టర్ క్రాంతి కుమార్ మందులు రాసి, మక్కి కి ఇంజెక్షన్ వేసి పంపారు. 2 రోజుల తరువాత ఇంజెక్షన్ వేసిన చోటు వాపు వచ్చి గడ్డగా మారింది. నాలుగు రోజుల తరువాత ఇంజెక్షన్ వేసిన చోట వాపు పెరగడం తో పాటు చీము, రక్తం కారడంతో పాటు నడవలేని, కూర్చోలేని, పడుకోలేని పరిస్థితికి వచ్చింది. తరువాత రోజు డాక్టర్ దగ్గరకి వెళ్ళి అడుగగా, 2500 రూపాయలు తీసుకుని స్కానింగ్, టెస్ట్ లు చేసి, ఆపరేషన్ చేయాలి ఇంకొంత మనీ కట్టమని బాధితులకు షాకిచ్చాడు. మీరు %ఛి%్టసిన వైద్యం వలన మా ఆరోగ్యం పోవడమే కాక మళ్ళీ ఆపరేషన్ కి డబ్బులు కట్టమంటున్నారు ఏమిటి అని అడగగా, చేస్తే చేయించుకోండి లేకుంటే బయటకి వెళ్ళండి అని గదమాయిస్తూ, ఏం చేసుకుంటారో చేసుకోండి, మీకు దిక్కువున్న చోట చెప్పుకోండి అంటూ హాస్పిటల్ నుండి బయటకు గెంటారు. జ్వరం కోసం హాస్పిటల్ కి వెళ్లిన 16 సంవత్సరాల అమ్మాయికి ఇప్పుడు ఇన్ఫెక్షన్ అయ్యి నడవలేక ఆపరేషన్ చేయించుకోవాల్సిన పరిస్థితికి తీసుకొచ్చారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరు కుంటున్న బద్వేలు పట్టణ ప్రజలు."

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దు

### పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన




ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): స్థానిక ఏలూరులో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని..పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఏలూరులో కొత్త బస్టాండ్ సమీపంలోని వంతెన వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదానీ మీటర్లు వద్దు. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, ఆర్.లింగరాజు, డి.ఎన్.వి.డి ప్రసాద్ మాట్లాడారు. గత ఎన్నికల ముందు విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏరు దాటిన తర్వాత తెప్ప తగలబెట్టిన చందంగా వ్యవహరించడం అన్యాయమని విమర్శించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని లోకేష్ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజలపై భారంపడేలా విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏ విధంగా బిగిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే వ్యాపార సంస్థలకు, షాపులకు స్మార్ట్ మీటర్లు బిగించారని ఈ స్మార్ట్ మీటర్లతో బిల్లుల భారం పెరిగిందన్నారు. పైగా ఇప్పుడు గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, దొంగ చాటుగా ప్రజలు ఆమోదం లేకుండా మీటర్లు బిగించడం దుర్మార్గమన్నారు. బిగించిన స్మార్ట్ మీటర్లకు బిల్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఒకేసారి బిల్లుల భారం మోత మోగించే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లు అయ్యే ఖర్చు ప్రజలే భరించాలని, అదాని కంపెనీకి లాభాలు కట్టబెట్టేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విద్యుత్ భారాలు వేస్తున్నాయని విమర్శించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మరలా ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ప్రజలపై రూ.12 వేల కోట్లు భారం వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పి.మంగరాజు, ఎస్.మహంకాళి రావు, తామా ముత్యాలమ్మ,నగర కార్యదర్శి పంపన రవికుమార్, నగర కమిటీ సభ్యులు వైయస్ కనకారావు, జె.గోపి, నాయకులు కె.లెనిన్, సిరి బత్తుల సీతారామయ్య, పలువురు సిపిఎం నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైల్వే ప్లాట్ఫామ్ పై వ్యక్తి మృతి

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు రైల్వే ప్లాట్ఫారం పై నిద్రిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు పవర్పేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ ఒకటిపై మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. మృతుని వంటిపై బాక్సర్ ధరించి ఉండగా అతని చేతిపై గణేష్ టైలర్స్ అనే పచ్చబొట్టు మాత్రమే ఉంది వివరాలు తెలిసినవారు ఏలూరు రైల్వే పోలీసులను సంప్రదించాలని రైల్వే శాఖ పోలీసులు తెలియపరిచారు.

## వైసీపీ నేతల ఆధ్వర్యంలో అన్నదాత పోరుబాట



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరిగిన అన్నదాత పోరు కార్యక్రమంలో వైసీపీ నేతల కామెంట్స్సీఎం చంద్రబాబు వరి పంట పండించక్కర్లేదు అని చెప్పడం దేనికి సంకేతం.ఏలూరు పార్లమెంట్ ఇంచార్జి కారుమూరి సునీల్సినిమా టికెట్ల ధరలను పెంచుకుంటారు కానీ రైతుల పంటకు మద్దతు పెంచరు

రైతులకు యూరియా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం ఇబ్బంది పాలు చేయాలని చూస్తుందిఅన్నదాత వెంట వైసీపీ పార్టీ అండగా ఉంటుందికూటమి ప్రభుత్వంలో దోచుకొని దాచుకోవడం ఎక్కువ అవుతుందిచంద్రబాబుని నడిపించే షాడో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జట్టి గురునాథరావుయూరియా పై వైసీపీ పోరాడుతుంటే రాత్రికి రాత్రి తప్పించారు రప్పించారుతల్లికి వందనంపై ఆందోళన చేస్తే హుటాహుటిన పథకాన్ని అమలుపరిచారు

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను మరిచిపోతే వాటిపై జగన్ పోరాడితేనే పథకాలు ప్రజలకు అందాయి

వైయస్ జగన్ ప్రతిపక్షంలో ఉంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయిస్తున్నారు.

వచ్చే ఎన్నికలలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ కావాలని ప్రజలు కోరుతున్నారురైతులు ఉద్యమిస్తే ఏ పార్టీ నిలబడదు.పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకూటమి ప్రభుత్వంలో రైతులు రోడ్డెక్కితే ప్రభుత్వానికి సిగ్గుచేటురైతులకు అవసరమైన యూరియా అని అందించలేక ప్రభుత్వం చేతులెత్తేసిందికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసినది శూన్యం చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ విజయరాజుపరిపాలన గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం పరిపాటిగా మారిందిరైతు కంట కన్నీరు పెట్టించిన ఏ ప్రభుత్వమైనా కూలిపోక తప్పదు అని వైసిపి నాయకులు హెచ్చరించారు.

## బద్వేల్ ఆర్డీవో ఆఫీస్ దగ్గర అన్నదాత పోరుబాట.
## ఆర్డీవో కి వినతి పత్రం ఇచ్చిన వైసిపి నాయకులు

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఈరోజు బద్వేల్ ఆర్డీవో ఆఫీస్ దగ్గర అన్నదాత పోరుబాట. వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు. అన్నదాత పోరుబాటను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాజీ ప్రభుత్వ సలహాదారు పోసి రెడ్డి నాగార్జున రెడ్డి ఆదిత్య రెడ్డి గురు మోహన్ ఇక వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆర్టీవో గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సంబంధించి పండించిన పంటలు. మిరప. ఉల్లి. వరి. పసుపు. మామిడి. చీని. మరియు ఇతర పంటలకు గిట్టుబాటు ధర లేక



రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని. ఇప్పుడు రైతులకు యూరియా అంధక. బ్లాక్ మార్కెట్లో కొనవలసిన పరిస్థితి వచ్చిందని మామూలుగా 250 రూపాయలు కాగా. ఇప్పుడు 450 రూపాయలకు కొనవలసిన పరిస్థితి ఏర్పడిందని. గత ప్రభుత్వంలో ఆర్ బి కే ల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు సరఫరా చేసేవారని. విత్తనాలు. మరియు రైతులకు సంబంధించి ఇన్సూరెన్స్ పాలసీ ప్రభుత్వమే చేస్తూ ఉండేదని . క్రాప్ బుకింగ్ కూడా ప్రభుత్వ నిర్వహించేది అనిఇప్పుడు అవన్నీ కూడా లేవని రైతులు అవస్థలఫా లు అవుతున్నారని. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగా అన్నారని. ఆ తరువాత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు వ్యవసాయం పండుగ అనే విధంగా రైతులకు అన్ని విధాల సహకరించాలని ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఉన్నప్పుడు రైతులకు అన్ని విధాలా సహకారం అందించే వారిని . ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసేదని.ఇప్పుడు ఈ ప్రభుత్వంలో అవన్నీ లేవని రైతులు వాపోతున్నారని వారన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్.



నంద్యాల రిపోర్టర్ / మోహన్ ( శుభోదయం న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ చొరవతో నంద్యాల మండలం చాబోలు గ్రామానికి చెందిన తంగెల్లా మల్లికార్జున రాజు కు 64,836 /- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద మంజూరైన చెక్కును వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు %చీవీం% ఫయాజ్ మ%శీ%డ్ల గుర్రప్ప చేతులా మీదుగా అందజేశారు.పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం




జుక్కల్ ఆర్సీ ప్రతినిధి సెప్టెంబర్ 9 (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద మంగళవారం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మల్లయల సుభాష్ ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గించినందుకు మన దేశ ప్రియతమా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పన్ను భారాన్ని తగ్గించే ప్రయత్నం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 15 శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో తదుపరితరం జీఎస్టీ సంస్కరణలను ప్రకటించారు 2025 దీపావళి నాటికి జీఎస్టీ సంస్కరణలు అమలు చేయవచ్చునని ప్రధాని మోడీ చెప్పడం జరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ జివస్టి నిర్మాణంలో ఒక పెద్ద మార్పుకు సిద్ధమవుతుంది ప్రస్తుతం ఉన్న నాలుగు జివస్టి స్లాబులను తగ్గించడమే కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది ప్రస్తుతం నాలుగు స్లాబులను 5శాతం నుండి 12 శాతం .18 శాతం నుండి 28 శాతం ఈ స్లాబులను కేవలం రెండు స్లాబ్ లోకి మార్చడం జరిగింది ఈ స్లాబ్లను 12శాతం ఉన్న స్లాబ్ లోని 99 శాతం వస్తువులు ఐదు శాతం లోకి మారుతాయి 28 శాతం స్లాబ్ లోని 90 శాతం వస్తువులు 18 శాతానికి మారుతాయని కేంద్ర ప్రభుత్వం తెలపడం జరిగింది ఈ విధంగా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గుతాయని పేద మధ్య తరగతి కుటుంబాలకు ఊరట కలుగుతుందని ముఖ్యంగా ఆరోగ్య జీవిత భీమాలతో పాటు 33 రకాల అత్యవసర మందులపై 0 శాతం జీఎస్టీ ఒక విప్లవాత్మక నిర్ణయమని

విద్యా రంగ సామగ్రి పై 0 శాతం జీఎస్టీ మరియు వ్యవసాయ రంగానికి 18 శాతం నుండి 5 శాతం తగ్గింపుతో నూతన ఉరవడికి శ్రీకారం చుట్టపోతున్నామని ఆటోమొబైల్స్ మరియు ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై 28 శాతం నుండి 18 శాతానికి తగ్గింపు ఇది రాబోయే నూతన సాంకేతిక రంగానికి మరింత అభివృద్ధి చెందేలా ఉపయోగపడుతుందని ప్రధాని మోడీ ఆర్థిక సంస్కరణలు ప్రపంచానికి ఆదర్శవంతంగా ఉన్నాయని

11 ఏళ్ల మోడీ పాలనలో ఎన్నో విప్లవాత్మక విజయాలు అందులో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి అతి తొందర్లో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపు మారుతుందని మేక్ ఇన్ ఇండియా లో భాగస్వాములు అవుతూ దేశ ఉత్పత్తులు పెంచి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న మోడీ సంకల్పానికి తోడ్పడుదామని భారత్ ను ప్రపంచ దేశాల్లో అగ్ర దేశంగా నిలబెట్టే దిశగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లయల సుభాష్ ,సంజయ్

పటేల్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ కృష్ణ పంతులు,ధర్మేంద్ర , ఉమాకాంత్,ఇందల్ సింగ్, రామగౌడ్,రాజు ,అశోక్, అరుణ్, తానాజీ, రమేష్,వెంకట్ జగపతి .శ్రీను .శివాజీ. జేథిరం నాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నా బిజెపి కుటుంబానికి అండగా ఉంటా

## -బిజెపి మండల అధ్యక్షులు(సీఎం) చంద్రమౌళి

సంగెం, (శుభోదయం న్యూస్):
మండలంలోని తీగరాజుపల్లి గ్రామానికి చెందిన బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా నాన్న పరమపదించిన సందర్భంగా వారి స్వస్థలం కొత్తగూడెం మండలం ఎదలపెల్లి గ్రామం మహబూబాబాద్ జిల్లా వారి స్వగ్రామంలో అంత్యక్రియలకు హాజరై పరామర్శించి కుటుంబ సభ్యులకు బిజెపి పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చిన బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు డి చంద్రమౌళి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల శ్యామ్,మండల కార్యదర్శి డి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# గద్వాల్ ఎమ్మెల్యే పై అగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో ఉంటే.. బీఆర్ఎస్ కార్యాలయానికి ఎందుకు రావడం లేదు..? బీఆర్ఎస్ శాసనసభా పక్షంతో ఎందుకు కూర్చోవడం లేదు..? బీఆర్ఎస్ కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొనడం లేదు..? ప్రజలు పిచ్చివాళ్లు అనుకుని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలను అగౌరవ పరచడం కాకపోతే ఇంకేంటి..? నిన్న మంత్రుల సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ తిడుతుంటే పళ్లు ఇకిలించి కూర్చున్నది ఎవరు.. మా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డినా.. కాంగ్రెస్ పార్టీలో చేరినా కృష్ణ మోహన్ రెడ్డినా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.
ముఖ్యమంత్రి భాషలో చెప్పాలంటే రెండే లింగాలు ఉంటాయి.. ఒకటి స్త్రీ లింగం.. మరొకటి పు లింగం.. వీళ్లు ఏ లింగమో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారు. ఇది మన కర్మ. ఇలాంటి వారికి ప్రజలు ఓటేసి గెలిపించుకున్నందుకు కార్యకర్తలు బాధపడే పరిస్థితి. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి. స్పీకర్ ఉల్టా చేస్తే మళ్లీ సుప్రీంకోర్టుకు వెళ్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# గద్వాలలో వేడెక్కిన రాజకీయం..

## - స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేకు అగ్నిపరీక్షే!!

## -స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకుల ఫోకస్!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి - రమేష్ (శుభోదయం న్యూస్) : రానున్న స్థానిక సంస్థలో మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ద్వితీయ శ్రేణి నాయకులు తమ రాజకీయ భవిష్యత్తుపై అయోమయానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్న బిఎస్ కేశవ్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మున్సిపాల్టీలో పలు సమస్యలను తన దృష్టికి తెచ్చినా వారికి చైర్మన్ ను కలవాలని, అతనికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. అయినప్పటికీ గద్వాల అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో ప్రాధాన్యత లేదని కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన సరితకు మద్దతు తెలుపుతూ తన వర్గం కౌన్సిలర్లతో కలిసి బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు.
ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తుండగా, ఎమ్మెల్యే ఉండగా తన రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బందులు తలెత్తుతాయని తన కేడర్ కు సైతం బి ఫామ్ లు రావనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో ప్రజలకు న్యాయం జరగడం లేదనే కారణంతో, బలమైన బీఆర్ఎస్ పక్షాన నిలవడం ద్వారా ప్రజల మద్దతు లభిస్తుందనే ఉద్దేశంతో తిరిగి బీఆర్ఎస్ లో ఈనెల 13న కేటీఆర్ సమక్షంలో తన మద్దతుదారులైన నలుగురు మాజీ కౌన్సిలర్లతో కలిసి గులాబీ కండువా కప్పుకోనున్నట్లు ప్రకటించారు.

**పార్టీ అభివృద్ధి పై ఫోకస్ ఏది?**

మరోవైపు ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మంత్రుల చేతుల మీదుగా ఇటీవల డబుల్ బెడ్ రూమ్ లు లబ్ధిదారులకు పంపిణీ చేయించడంతో పాటు ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇళ్ళను నియోజకవర్గానికి కేటాయించుకున్నారు. రానున్న రోజులల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతానని తన క్యాడర్ కు భరోసానిస్తూ స్థానిక ఎన్నికలలో అభివృద్ధి చేసే వారిని ఆదరించాలని ప్రజలను కోరుతున్నారు. కాకపోతే నేను పార్టీ మారలేదని పలు వేదికల మీద పేర్కొంటున్నా తాను ఎంచుకున్న పార్టీ అభివృద్ధికి సైతం పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. ఒకవైపు అభివృద్ధి మంత్రం జపిస్తున్నా రాను రాను కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నడంతో కాంగ్రెస్ పార్టీలో ఉంటే అద్దె ఇంట్లో ఉన్న ఫీలింగ్ ఉందని ఎమ్మెల్యే పేర్కొన్న సంఘటనలు ఉన్నాయి.
మరోవైపు స్పీకర్ నోటీసులకు సైతం ఎమ్మెల్యేగా తాను టెక్నికల్ గా బీఆర్ఎస్ లోనే ఉన్నానని, పలు ఆధారాలను తనకు ఇచ్చిన నోటీసులో సమాధానం ఇచ్చినట్లు సమాచారం. కేవలం నియోజకవర్గ అభివృద్ధి పనుల విషయంలో మాత్రమే రాష్ట్ర సీఎంను, మంత్రులను కలుస్తున్నానని చెబుతున్నారు.
ఈనెల 13న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోగులాంబ గద్వాల జిల్లాకు రానున్నారని, ఈ సందర్భంగా పలు చేరికల తో పాటు నియోజకవర్గ




ఇన్చార్జి ప్రకటన ఉండనుందని ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డిపై కేటీఆర్ ప్రకటన ఎలా ఉండబోతుందోనని రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు భావిస్తున్నారు.
ఇప్పటికే బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పలు కార్యక్రమాల ద్వారా గద్వాల బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో చేపడుతున్నారు. మరి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఏ పార్టీ స్టాండ్ తీసుకొని పార్టీ సంస్థాగత అభివృద్ధికి కృషి చేస్తారోనని ప్రజలు అయోమయంలో ఉన్నారు. ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పిటిసి అభ్యర్థుల ఎంపిక, ఎంపీపీలు, జడ్పీ చైర్మన్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రస్తుత రాజకీయ సమీకరణ నేపథ్యంలో ఎమ్మెల్యేకు అగ్ని పరీక్షగా మారనుంది.

# అధికారుల సహకారం అభినందనీయం కాంగ్రెస్ నాయకులు చంద్రారెడ్డి



బొల్లారం, (శుభోదయం న్యూస్): మున్సిపల్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిసేందుకు కృషి చేసిన మున్సిపల్ పోలీస్,విద్యుత్,వైద్య, పాత్రికేయ మిత్రులకు, ఎలక్ట్రానిక్ మీడియా మరియు మున్సిపల్ అధికారులు, సిబ్బందికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి మున్సిపల్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండప ఏర్పాట్ల దగ్గర నుంచి గణపతి నిమజ్జనం కార్యక్రమం వరకు ఆయా శాఖల అధికారులు అందించిన సేవలను కొనియాడారు. కాగా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన చివరి రెండు రోజులు నిద్రహారాలు మాని అధికారులు,సిబ్బంది బృందాలు క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించడం ద్వారానే గణేష్ నవరాత్రులు పారిశ్రామిక వాడలో ప్రశాంతంగా ముగిశాయని సంతోషం వ్యక్తం చేశారు. సంయమనంతో ఆయా శాఖల అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులను సైతం ఆయన అభినందించారు.

# గద్వాల్‌కు భూతం భయం..

## -ఆందోళనలో ప్రజానీకం!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాలలో గత మూడు రోజులుగా భూతం తిరుగుతోందని వదంతులు వ్యాప్తి చెందడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ప్రజలు మూఢనమ్మకాలకు తల వంచుతారు.
అందులో గ్రామీణ ప్రాంతంలో ఉండే ప్రజలు మరీ ఎక్కువగా నమ్ముతారు. మూడనమ్మకాలంటే వారు అంగీకరించరు. గ్రామానికి ఏ కీడుజరిగినా అందుకు కారణం కూడా గ్రామస్థులు చెబుతుంటారు. పూజలు నిర్వహిస్తుంటారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని గద్వాలలో గత మూడు రోజులుగా భూతం తిరుగుతోందని వదంతులు వ్యాప్తి చెందడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. బయటకు వచ్చేందుకు కూడా ప్రజలు భయపడిపోతన్నారు.
చిన్నారులను, మహిళలను ఒంటరిగా బయటకు పంపడం లేదు.
రాత్రి వేళ బయటకు రావడానికి...
రాత్రి ఏడు గంటలు దాటితే బయటకు రాకుండా ఇంట్లోనే ఉంటూ బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.
కొందరు భూత వైద్యులను కూడా సంప్రదించారు. తమపై భూతం ఎక్కడ పగబడుతుందేమోనని భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సోషల్ మీడియాలో కొందరు నకిలీ వీడియోలు చేసి వైరల్ చేయడంతో ఈ భయం మరింత ఎక్కువయింది. దీనిపై ప్రజలు భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ వారి మాటలను విశ్వసించడం లేదు. కొందరు భూత వైద్యులను సంప్రదిస్తుండటంతో పరిస్థితి మరింత ఎక్కువయింది.

**పోలీసులు ఏమంటున్నారంటే?!!**

దీనిపై గద్వాల పోలీసులు మరొక సారి స్పష్టతనిచ్చారు. ప్రజలు ఇటువంటి పుకార్లను నమ్మవద్దని, గుర్తు తెలియని వ్యక్తులు నకిలీ వీడియో డౌన్లోడ్ చేసి వాట్సాప్ గ్రూపుల్లో పంచుతున్నారని పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఒక వీడియోను డౌన్లోడ్ చేసి, గద్వాలలో భూతం తిరుగుతోందని పేర్కొంటూ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తున్నారని, వీడియో గ్రామస్థులలో వ్యాపించడంతో విషయం పోలీసులకు తెలిసింది. దానిని పరిశీలించగా, అది స్థానికంగా రికార్డ్ చేయబడినది కాదని తేలిందని పోలీసులు తెలిపారు. వీడియో వల్ల గ్రామాల్లో ఆందోళన పెరిగిన నేపథ్యంలో, గద్వాల్ పోలీసులు అది నకిలీ వీడియో మాత్రమేనని, నమ్మవద్దని ప్రజలను హెచ్చరించారు.




# పోచారంపై బురదజల్లే వారు ఎంతటివారైనా ఊరుకోం

## -భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగులుగొండ

బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): భైరాపూర్ గ్రామంలో అసైన్డ్ భూములు కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసిన మాట వాస్తవమేనని, కానీ కేవలం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరులే కబ్జా చేశారని బద్నాం చేయడం సరికాదని భైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగులుగొండ విమర్శించారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామంలో అయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తమ గ్రామం నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా భైరాపూర్ గ్రామానికి చెందిన కొందరు నాయకులు గ్రామంలో అసైన్డ్ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లడం అభినందనీయం, కానీ ఒక పత్రికలో పోచారం అనుచరులే కబ్జాకు పాల్పడ్డారని వ్రాయడం అవాస్తవమని దీనిని తాము పూర్తిగా



ఖండిస్తున్నామని అన్నారు. ఆ పత్రిక విలేకరి మరోమారు పోచారంపై గానీ, అయన అనుచరులపై గానీ, పిచ్చి పిచ్చిగా వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పోచారం ఎలాంటి వారో బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రజలకు తెలుసని, అయనను ఏమీ చేయలేక ఇలాంటి దుష్ప్రచారాన్ని కొంతమంది నాయకులు సృష్టిస్తుంటే, దానికి కొంతమంది విలేకరులు జై కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు వార్త వ్రాసిన విలేకరిని తాము నిలదీయగా తనకు భైరాపూర్ గ్రామానికే చెందిన గుమ్మ లక్ష్మన్ చెబితే రాశానని అనడంతో తప్పుడు వార్త రాసిన ఆ విలేకరి విజ్ఞతకే వదిలేశామని అన్నారు. అసైన్డ్ భూముల కబ్జా విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ భైరాపూర్ గ్రామానికి విచ్చేసి అసైన్డ్ భూములపై బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ విజయ్ పటేల్, టి. నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. రాంబాబు, జాదవ్ పండరి పటేల్, పందుల లక్ష్మయ్య, కుమ్మరి సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఘనపురం లక్ష్మణ్, తనబుద్ధి సంజీవ్, డోన్ గాం భూమయ్య, శ్రీరామ్ అనసూయ, కే.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ప్రధాన నరేంద్ర మోడీ

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 10 (శుభోదయం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ పేదల పక్షపాతాన్ని ఆయన పాలనలో పేదలు మద్దతు ప్రజలు ఎంతో ఆనందంగా జీవిస్తున్నారని బిజెపి నాయకులు కొనియాడారు మంగళవారంభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వంనరేంద్ర మోడీ నాయకత్వంలో జీఎస్టీ సుంకాలను తగ్గించడం పేద మధ్యతరగతి కుటుంబాలకు ఊరటను కలిగించడం జరిగింది. అందుకు సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారాం చిత్రపటానికి పాలాభిషేకం కాయగూరల మార్కెట్ ఇల్లూరు భవన్ నుండి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ర్యాలీగా స్వదేశీ వస్తువులు వాడండి విదేశీ వస్తువులు వద్దుమన దేశ ఆర్థిక అభివృద్ధికి సహకరించండి అని ర్యాలీచేయడం జరిగింది

భారత ప్రభుత్వం జీఎస్టీ పేరుతో పేద మధ్య తరగతి రైతులు వినియోగించే పరికరాలు ఎలక్ట్రికల్ వస్తువులు ఇన్సూరెన్స్ వంటి పాలసీలు మెడికల్ కు సంబంధించిన ఔషధాలు పరికరాలు ఇలాంటివన్నీవినియోగించే వస్తువులపై సుంకాలను తగ్గిస్తూ తీసుకొచ్చిన జీఎస్టీ సవరణలతో సాధారణ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిలు శ్రీమతి నిర్మల సీతారాం గుంతకల్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ తరపున వారికి కృతజ్ఞులు తెలియజేస్తున్నాము భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలందరూ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని స్వాగతిస్తూ దేశ ప్రజలను సురక్షితంగా కాపాడగలరని దేశ రక్షణ విషయంలో రాజీపడరని ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచ దేశాల ముందర మన భారత దేశ ఆర్థిక అభివృద్ధిని మూడవస్థానంలో నిలుపుతారని దేశ ప్రజలందరూ ఆశిస్తున్నారు స్వదేశీ వస్తువులను వాడటం విదేశీ వస్తువులు వద్దు మన దేశ ఆర్థిక అభివృద్ధికి పాటుపడదాం



ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు జిఎం మహేష్ వన గొంది విజయలక్ష్మి గుర్రం సూర్యనారాయణ బండారు కృష్ణమూర్తి పట్టణ ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి కొలిమి రామాంజనేయులు కొలిమి నాగార్జున రామకృష్ణారెడ్డి పట్టణ ఉపాధ్యక్షురాలు లక్ష్మి. గడ్డం సుజాత లావణ్య రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న మాస్టర్ అవనీష్ బోలిశెట్టి




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివకుమార్ (శు భోదయం న్యూస్ ), సెప్టెంబర్ 9: బోయినపల్లి సెయింట్ పీటర్స్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న అవనీష్ బోలిశెట్టి, మార్షల్ ఆర్ట్స్ లో మరో మెడల్ సాధించారు. ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్ లో అనేక మెడల్స్ ను సాధించిన ఘనతను అవనీష్ బోలిశెట్టి, సంపాదించుకున్నారు.. తాజాగా ఉత్తర ప్రదేశ్ లోని అమినిర్ విషన్ స్కూల్ లో ఈనెల 7న జరిగిన.. సీబీఎస్సీ నేషనల్ టైక్వాండో పోటీలో... అండర్ 17లో అవనీష్ బ్రౌన్స్ మెడల్ ను సాధించారు. ఉత్తరప్రదేశ్ నుండి నగరానికి చేరుకున్న అవనీష్ కు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అభినందనలు తెలిపారు. తిరుమలగిరిలోని కొంబట్ టైక్వాండో అండ్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న అవనీష్ జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటూ సత్తా చాటుతూ వస్తున్నారు ఈ సందర్భంగా మంగళవారం తిరుమలగిరిలోని శిక్షణ శిబిరం వద్ద కోచ్ నరసింహను, మెడల్ సాధించిన అవనీష్ ను తల్లిదండ్రులు బిందు కిరణ్, మమతా జైన్ లు ఘనంగా సత్కరించారు.. శిక్షణ అందిస్తున్న నరసింహ సహకారంతోనే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తన కుమారుడు రాణించడం జరుగుతుందని బిందు కిరణ్ మమతా జైన్ దంపతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఇప్పటివరకు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన సీఎం కప్ లో గోల్డ్ మెడల్ తో పాటు రాష్ట్రస్థాయిలో 15 గోల్డ్ మెడల్స్ సాధించి ... సీబీఎస్ఈ నేషనల్ టైక్వాండోయ్ చాంపియన్ షిప్ లో మొదటిసారి నేషనల్ లెవెల్ లో.. బ్రో జోన్ మెడల్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందని.. అవనీష్ బోలిశెట్టి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ కుమారుడు ఇప్పటివరకు 25 మెడల్స్ సాధించడం జరిగిందని.. చిన్నతనం నుండే మార్షల్ ఆర్ట్స్ లో ప్రోత్సాహాన్ని అందించడంతో రాణించగలుగుతున్నారని తల్లిదండ్రులు బిందు కిరణ్, మమత జైన్ లు తెలిపారు.

# యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం మరియు ఉత్తమ విద్యార్థి అభినందన సభ

జిన్నారం, (శుభోదయం న్యూస్): గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం 2024-2025 %బూాజ% ఉత్తమ విద్యార్థి అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలగరి ఎట్టయ్య ముదిరాజ్ ( పటాన్చెరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు) విచ్చేసి విద్యార్థులు అంచెలంచెలుగా ఎదిగి మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించడం మరియు ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమానంతో పాటు విద్యార్థులను సత్కరించారు.

యువజన వికాస్ సమితి అధ్యక్షులు బి విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికోసం నిరంతరము కృషి చేస్తూ లక్ష్యాన్ని సాధించి ఉన్నతమైన స్థానంలో నిలిచి గౌరవం పొందాలని కోరారు.

జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు. యువజన వికాస్ సమితి వారు చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జలగరి ఎట్టయ్య ముదిరాజ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కవిత, ప్రాథమిక



పాఠశాల ప్రధానోపాచార్యులు శోభారాణి, యువజన వికాస్ సమితి అధ్యక్షులు బి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్ విజయ్ గౌడ్, ఉపాధ్యాయులు పద్మజ, సత్యనారాయణ, కృష్ణ గౌడ్, భానుమతి, సత్యనారాయణ, షణ్ము, సంతోష్, స్వామి, అనిల్ కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొనాలి

### - ఉమ్మడి కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య



రేగొండ, మండల రిపోర్టర్ - మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) : రేగొండ %ు% గోరి కొత్తపల్లి మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమంలో విచ్చేస్తున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విచ్చేస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్క కాంగ్రెస్ జిల్లా నాయకులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్గొనాలని రేగొండ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమాలు బాగిర్తి పేట, గూడేపల్లి, కోటంచ, రంగయ్యపల్లి, దమ్మన్నపేట, చెంచుపల్లి, సుల్తాన్పూర్, వెంకటేశ్వర్ల పల్లి, గోరి కొత్తపల్లి, నిజాంపల్లి, చిన్నకొడపాక, గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇప్పకాయల నరసయ్య తెలిపారు.



# బిచ్కుంద ఉపాధ్యాయ ఎస్ జి టి యు ప్రధాన కార్యదర్శిగా బీసీ బిడ్డ మందుల భాస్కర్ ఏకగ్రీవం ఎన్నిక

జుక్కల్ ఆర్సి ప్రతినిధి సెప్టెంబర్ 09 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో మంగళవారం ఎస్ జి టి యు ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ జి టి యు ఉపాధ్యాయ సంఘం బిచ్కుంద మండల ప్రధాన కార్యదర్శి గా మందుల భాస్కర్ ను, సహాయ కార్యదర్శి గా దర్జీ సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ కు నియామకపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఎన్నికైన నాయకులు మందుల భాస్కర్, సహాయ కార్యదర్శి దర్జీ సంతోష్ మాట్లాడుతూ ఎస్జిటి సంఘం ను బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదములు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి విజయ్ పాటిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్, బిచ్కుంద మండల అధ్యక్షులు షేక్ ఖయ్యూమ్, బిచ్కుంద మండల మాజీ ప్రధాన కార్యదర్శి టీ మారుతి, మండల సలహాదారు అన్సర్ గోరి, ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ టి సంగమేశ్వర్, జిటియు బిచ్కుంద శాఖ దిశా నిర్దేశకులు జి సంతోష్, ఎస్ జి టి యు జిల్లా కార్యదర్శి పటేల్ హనుమంతరావు మరియు %బా+ు% బిచ్కుంద శాఖ బాధ్యులు బుడ్డే సందీప్,హనుమాన్లు, ఖాజా, సహదేవ్, సాయిలు, కే సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బిచ్కుంద బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 9 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలంలోని దేవాడ గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో మంగళవారం చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్న మాజీ సీఎం కేసీఆర్ పాలన బాగుందని ఇప్పటికీ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఇప్పటికే జుక్కల్ నియోజకవర్గంలో ఆయాచోట్ల బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయని రాబోయే రోజుల్లో పార్టీ బలం మరింత చేకూరుతుందన్నారు.తిరిగి ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ని పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువకులు తదితరులున్నారు.



# ఘనంగా కాళోజీ జయంతి

అనంతగిరి సెప్టెంబర్ 09 : (శుభోదయం న్యూస్): మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రముఖ కవి,స్వాతంత్ర్య సమరయోధుడు,ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందు ప్రజాకవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ కాళోజి గారు తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష పాత్ర పోషించారు.ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకాలు.ఆయన స్ఫూర్తితో మనమంతా తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,ఆర్ ఐ వెంకటనగేష్, జూ అసిస్టెంట్ మాధవి,ధరణి ఆపరేటర్ గణేష్,అటెండర్స్ అరుణ, మధార్ బి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియాను అందించాలి...

### -బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న షాపులపై చర్యలు తీసుకోవాలి..

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి...

అనంతగిరి, సెప్టెంబర్ 09.

(శుభోదయం న్యూస్): రైతులకు యూరియాను సహకార సంఘాల ద్వారా సకాలంలో అందించాలని, బ్లాక్ మార్కెట్లో యురియాను ఎక్కువ ధరకు అమ్ముతున్న షాపులపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మండల సిపిఐ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందన్నారు. గత కొన్ని రోజులుగా రైతులు యురియా కోసం హరిగోసపడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. రైతుల పక్షాన సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. అదేవిధంగాడిసెంబర్ 26 సిపిఐ ఆవిర్భావ వేడుకలు ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సెప్టెంబర్ 17 వారోత్సవాలలో భాగంగా 16వ తేదీ నాడు అనంతగిరి మండలంలో కార్యక్రమం నిర్వహించాలని 16వ తేదీ మధ్యాహ్నం సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ కోదాడలో జరుగునున్నదని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎరసాని రవి, నాగబద్రం, డేగా వీరన్న, బత్తిని వీరబాబు, షేక్ మీరంబి , పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు




# గణేష్ గడ్డ వినాయక లడ్డూ ప్రసాదంతో హరీశ్ రావును కలిసిన సాయిచరణ్ గౌడ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): వినాయక చవితి నవరాత్రులు ముగిసిన సందర్భంగా, అలాగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన గణేష్ గడ్డ దేవాలయం లడ్డూ సొంతం చేసుకున్న సందర్భంగా, బీఆర్ఎస్ పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ యువనాయకుడు బాలగౌని సాయిచరణ్ గౌడ్ మాజీ మంత్రి, ప్రజా నాయకుడు తన్నీరు హరీశ్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గణపతి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఆదర్శ్‌రెడ్డితో కలసి పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని, అలాగే పార్టీ కార్యక్రమాలకు ఆదర్శ్‌రెడ్డితో కలిసి నడవాలని పిలుపునిచ్చారు.

# ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు

### -కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతి పురస్కరించుకొని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ు% కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ%శీ%లో ఆ మహానీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర రావు , ఎ సి పి. శ్రీ హరి , ఆర్ ఓ ఆంజనేయులు , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , నగర పాలక సంస్థ సిబ్బంది తదితరులు నివాళులర్పించారు.

# ఆర్.జి 3 హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా గోషిక మోహన్ నియామకం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):ఏ ఎల్ పి ఆర్ జి 3 ఏ పి ఏ లో విధులు నిర్వహిస్తున్న గోషిక అశోక్ కి హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ మెంబర్ నుండి డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా ఏ ఎల్ పి ఎస్ సి ఎస్ టి 140 బై 2018 కమిటీ సభ్యులు శ్రీ బత్తుల శంకర్ ఆర్జి 3 ఉపాధ్యక్షులు మరియు ఏ ఎల్ పి ఫిట్ కార్యదర్శి ఎం శంకర్ దయాల్ శర్మ మరియు ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులు మరియు గని కార్మికులందరూ ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగినది.

# సీసీ రోడ్డుపై నిత్యం పారుతున్న మురికి నీరు

## -పట్టించుకోని అధికారులు



అనంతగిరి, సెప్టెంబర్. 09 (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గల 3,4వ వార్డుల్లో
కొన్ని నెలలుగా డ్రైనేజీ నీళ్లు సిసి రోడ్డుపై ప్రవహిస్తూ రోడ్డు అంతా పాకురు పట్టి ప్రమాదకరంగా మారిందని స్థానికులు,చిన్నపిల్లలు,వృద్ధులు, వాహనదారులు రోడ్డుపై జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు స్థానికులు కార్యదర్శి నరేష్ ను రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటిని, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు.వర్షాకాలం చిన్నపాటి పంట కాలవను తలపిస్తుందని తద్వారా రాకపోగాలకు అంతరం ఏర్పడడం కాకుండా మురుగునీరు రోడ్డుపై పారడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వారు. వార్డుల్లో స్థానికులకు ఈ మురికి దుర్వాసనతో ప్రతి ఇంటికి జ్వరాల బారిన పడ్డారని ఇట్టి విషయంపై స్థానిక కార్యదర్శికి అనేకమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరోపించారు. కొందరు మిషన్ భగీరథ తోపాటు గ్రామపంచాయతీ నీటిని నల్లాలను కట్టివేయకుండా రోడ్డుపైకి వదల తో పాటు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతున్నప్పటికీ పరిష్కరించడంలో గ్రామపంచాయతీ వారి విఫ్లమయ్యారని దీని ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉన్నత అధికారులు ఈ విషయంపై చొరవ చూపి తక్షణమే సమస్యకు పరిష్కారాన్ని చూపించాలని వారు కోరుతున్నారు



## తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయం

### -మద్నూర్ తాసిల్దార్ ఎండి ముజీబ్

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 09(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఏండి ముజీబ్ మాట్లాడుతూ.... తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితలతో ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు.ఈ జయంతి కార్యక్రమంలో తహసీల్దార్ తో పాటు కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ 320 మల్టిపుల్ ఉత్తమ కార్యదర్శిగా డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 9:- రక్త అవయవ దానాలపై సంపూర్ణమైన అవగాహన కల్పించాలని,ముఖ్యంగా మారుమూల గ్రామాలలో యువతకు అవగాహన కల్పించే సేవా కార్యక్రమాలను చేపట్టాలని లయన్ హనుమండ్ల రాజిరెడ్డి మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ అన్నారు.హైదరాబాద్ కొంపల్లి కెవిఆర్ కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని అవార్డుల ప్రధానోత్సవంలో అన్నారు.రాష్ట్రంలోని 320 ఏ,బి,సి,డి,ఈ,ఎఫ్,జి,హేచ్,ఎనిమిది లయన్స్ జిల్లాల్లో గల లయన్స్ సభ్యులలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులను ప్రధానం చేస్తున్నామని అన్నారు.కాగా రెండున్నర దశాబ్దాలుగా రక్త,అవయవ దానాల అవగాహనకు విశేష కృషిని గుర్తిస్తూ రాజశేఖర్ రెడ్డిని 2024-2025 సంవత్సరానికి గాను లయన్స్ మల్టిపుల్ 320 నుండి ఎంపిక చేసినట్లుగా తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ సమ్మేళనంలో ఎనిమిది జిల్లాల నుండి ఉత్తమ సేవలందించిన వారిని అవార్డులతో సన్మానించడం జరిగిందని అన్నారు.ఈనాడు సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రక్త,అవయవాదానాల అవగాహనకు కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉందని లయన్స్ ఇండియా ప్రతినిధి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు.లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు
ఫిబ్రయిషీయో అలివేరా రూపొందించిన కార్యక్రమాలలో రక్త,అవయవదానాల ఆవశ్యకత కూడా ఒకటని లయన్స్ కానిస్టిట్యూషన్ ఏరియా లీడర్ లయన్ ఆర్.సునీల్ కుమార్ అన్నారు.సంవత్సర కాలంలో లయన్స్ జిల్లా 320డి లో అన్ని వర్గాలకు,ఆర్తులకు ఎన్నో రకాల సేవలను అందించామని,అవసరం ఉన్నవారికి ఆపద సమయంలో రక్తమును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అలాగే అవయవదానం మరియు శరీరదానంలకు పలువురు ముందుకు వచ్చారని లయన్స్ గవర్నర్ నగేష్ పంపాటి అన్నారు.లయన్ ఏ.అమర్నాథ్ రావు నూతన గవర్నర్,లయన్ ఎం.విజయలక్ష్మి జిల్లా మొదటి వైస్ గవర్నర్,లయన్ డి.నరసింహారాజు జిల్లా రెండవ వైస్ గవర్నర్ పలు జిల్లాల నుండి వచ్చిన లయన్స్ గవర్నర్లు మాజీ గవర్నర్లు,గ్యాట్ లీడర్లు,వివిధ జిల్లాల నుండి వచ్చిన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.



## రామాయంపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ శ్రీనివాసరావు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 9:- మెదక్ జిల్లా రామాయంపేట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నాడు జిల్లా ఎస్పీ వి.శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పెండింగ్ లో ఉన్న కేసు వివరాలను కేసు ఫైళ్లను మరియు పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.సైబర్ నేరాల అదుపునకు పోలీసులు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.రాత్రి వేళలో విజిబుల్ పోలింగ్ బీట్ల సంఖ్యను పెంచి చోరీలను అరికట్టాలన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగానే పోలీసులు పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ వెంకట రాజాగౌడ్,ఎస్బీ సీఐ సందీప్ రెడ్డి,ఎస్ఐ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్’పై శిక్షణ

బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):విద్యార్థుల లో పర్యావరణహిత ఆలోచనలు పెంపొందించేం దుకు కేంద్ర ప్రభుత్వం ‘స్వచ్ఛ ఏవం హరిత విద్యా లయ రేటింగ్(ఎస్ఏహెచ్వీఆర్) ’పై బీర్కూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మండల విద్యాధికారి వెంకన్న గారు మాట్లా డుతూ.. నూతన విద్యావిధానంలో భాగంగా పాఠ శాల స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ పాటించడం తోపాటు హరిత పాఠశాలలు నెలకొల్పేందుకు కేం ద్రప్రభుత్వం దేశంలోని అన్ని పాఠశాలల్లో




గ్రేడింగ్ ఇవ్వనుందన్నారు. మంచి గ్రేడిం గ్ వచ్చిన పాఠశాలలకు రాష్ట్రస్థాయిలో రూ.లక్ష నగ దుతోపాటు పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఉచి తంగా విహారయాత్ర కల్పించనున్నట్లు చెప్పారు. సర్వేలో భాగంగా పాఠశాల వివరాలు, ఫొటోలను అప్లోడ్ చేయాలన్నారు సర్వేలో పాల్గొ న్న ప్రతి పాఠశాలను సంబంధిత అధికారి సంద ర్శించి ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలను తనిఖీ చేస్తారని చెప్పారు. మండలానికి ఉత్తమ పుర స్కారం వచ్చేలా ప్రతి ఒక్క హెచ్ఎం కృషి చేయాలనీ ఆర్.పి సత్యనారాయణ, తెలిపారు

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

### నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 09:జిల్లా కేంద్రంలో కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసి కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజాకవి కాళోజీ అని అన్నారు.అన్యభాషాలు నేర్చి ఆంధ్రమ్మ రాదంచు,సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా అంటూ తెలుగువారిని హెచ్చరిస్తూ,అమ్మ భాషకు దూరమైతే అస్తిత్వానికి విలువ లేదని భాష పట్ల తన మక్కువను తెలియచేసిన మహా కవి అని అన్నారు.అందుకే తన జయంతి రోజునే తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం మన అదృష్టం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మల్లన్న,గంగారాం,హాజీజ్,నాగభూషణం,వినోద్ నాయక్,చిరంజీవి,రమేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐజేఏ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

పల్నాడు జిల్లా, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏపీ ఐజేఏ రాష్ట్ర అధ్యక్షులు యం. రాజా, మాట్లాడుతూ వార్త సేకరణలో భాగంగా జర్నలిస్టులపై నిత్యం ఏదో ఒక ప్రాంతంలో జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయని ఈ తీర్పుతో జర్నలిస్టులకు ఊరట లభించింది అని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా కొనియాడారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను కూడా వేత్తివేయాలని, జర్నలిస్టుల హక్కులను, కాపాడాలని వారికి స్వేచ్ఛ స్వతంత్ర హక్కులు కల్పిస్తూ పారదర్శకంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిటేడేషన్
బస్ పాస్ సెంట్రల్ రైల్వే పాస్ కార్డులు, పర్మినెంట్ ఎంట్రీ అసెంబ్లీ పాసులు, 25 నుంచి 50 లక్షలు వరకు జర్నలిస్టులకు ప్రమాద భీమ ఏర్పాటు చేయాలని జర్నలిస్టులకు ఐదు సెంట్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సొంత ఇంటి కల నెరవేరే విధంగా 15 నుంచి 25 లక్షలు గృహ నిర్మాణం చేపట్టే విధంగా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు




జర్నలిస్టులను తిట్టిన బెదిరించిన 50,000 వేల జరిమానా మరియు ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష: అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు..దేశంలోని వర్కింగ్ జర్నలిస్టులు. పాత్రికేయులను బెదిరించిన. తిట్టిన లేదా కొట్టిన. 50, వేల జరిమానా మరియు ఐదేళ్లు కఠిన కారాగార శిక్షకు వారు అర్హులవుతారని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.ఈ మేరకు గురువారం ఓ కేసు విచారణ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ తీర్పుతో పలువురు జర్నలిస్టులు. తమ వృత్తిపరంగా ఎలాంటి భయాందోళనకు గురికా కుండా నిర్భయంగా ప్రజలకు వాస్తవ సమాచారం అందించే అవకాశం ఉంటుందని పలు జర్నలిస్టు సంఘాల నేతలు. సీనియర్ జర్నలిస్టులు ఈతీర్పును ఆహ్వానించారు..
అలాగే రాజకీయ నాయకుల నుండి ఒక్కింత రక్షణగా సుప్రీంకోర్టు వారి ఈతీర్పు. ఉంటుందని సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు




రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 9:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో మంగళవారం నాడు ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ముదిరాజ్ సంఘం నాయకులు నల్ల కిషన్ ఆకాల మరణం చెందినందున బాధిత కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి 5000/- రూపాయల ఆర్థికసాయం అందించారు.ఈ కార్యక్రమంలో బానప్పగారి నర్సారెడ్డి వెంకట్రాంరెడ్డి,దిద్దిరాజు,భాస్కర్ రెడ్డి,సంతోష్ రెడ్డి,నరేష్ కోళ్ల సంతు,మానెగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి

గుడ్లూరు,
గుడ్లూరు మండలంలో ఉన్న అన్ని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు వెంటనే శుభ్రపరచి శుభ్రపరచిన తేదీని ట్యాంకు పై నమోదు చేసి తదుపరిశుభ్రపరిచే తేదీని కూడా నమోదు చేయాలని, ట్యాంకు నిండిన తర్వాత క్లోరినేషన్ చేసి వాటర్ ను తప్పనిసరిగా టెస్ట్ చేసిన తదుపరి విడుదల చేయాలని అదేవిధంగా శానిటేషన్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించి సీజనల్ డిసీజెస్ మరియు అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని, దోమలు ప్రభలకుండా గ్రామాలలో నిల్వ నీరు లేకుండా చూడాలని,నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ ను వేయడం ద్వారా లార్వాలను నిర్మూలించాలని అందరు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయడమైనది.

## రామాయంపేటలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 9:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నాడు ప్రముఖ కవి స్వాతంత్ర్య సమరయోధుడు ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు మండల తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కాళోజి నారాయణరావు విశేష పాత్ర పోషించారన్నారు.ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకాలు.ఆయన స్ఫూర్తితో మనమంతా తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించి,పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు ఆరోగ్య పరిరక్షణ కోసం వేడినీటిని కాచి చల్లార్చి త్రాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్.మండల ఆర్ఐ గౌస్ మొయినుద్దీన్,రూరల్ ఆర్ఐ గోపి,రెవెన్యూ సిబ్బంది సుష్మ.రోజా.చంద్రకళ సౌమ్య. మైసయ్య కార్తీక్ రవి పద్మతదితరులు పాల్గొన్నారు.

